'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

# రాజ్య సంస్కరణ

TGBIL/26/A6717 RAJYA SAMSKARANA తెలుగు దినపత్రిక

www.rajyasamskarana.com

'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

మేడ్చల్ మల్కాజిగిరి ‖ సంపుటి : 1 ‖ సంచిక : 24 ‖ మంగళవారం ‖ 8.9.2026 ‖ పేజీలు : 8 ‖ వెల రూ. 2

Medchal Malkajgiri ‖ Volume: 1 ‖ Issue: 24 ‖ Tuesday ‖ 8.9.2026 ‖ Pages: 8 ‖ Rate: 2




## బీఆర్ఎస్ సెల్ఫ్ గోల్.. రేవంత్‌కు బిగ్ రిలీఫ్

### సభలో ఇరకాటం.. బయట రచ్చ రచ్చ

సెప్టెంబర్ 7 తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలి రోజు.. రాజకీయ రణరంగాన్ని తలపించింది. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాల్సిన బీఆర్ఎస్.. చివరకు తానే డిఫెన్స్‌లో పడింది. 22ఏ భూముల వివాదం, రైతులకు సాగునీరు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఎన్నికల హామీల అమలు వంటి కీలక ప్రజా సమస్యలతో రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ప్రతిపక్షం ముందుంది. కానీ బ్లాక్ టీషర్ట్‌ల నిరసనతో మొదలైన రచ్చ పోలీసులతో ఘర్షణకు దారి తీసింది. కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతల అరెస్టులు రాజకీయ వేడిని మరింత పెంచాయి. ఇంతలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాత మధు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలు మొత్తం సీన్‌ను మార్చేశాయి. స్పీకర్ కంటతడి.. కాంగ్రెస్ నేతల సంఘీభావం.. దళిత స్పీకర్ అవమానించబడ్డారన్న ప్రచారం.. రేవంత్ రాజకీయానికి కొత్త అస్త్రాలుగా మారాయి. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్.. ఇప్పుడు తన నేత వ్యాఖ్యలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. సభలో అసలు ఏం జరిగింది? ఎవరి వ్యూహం ఫలించింది? ఎక్కడ బీఆర్ఎస్ సెల్ఫ్ గోల్ చేసుకుంది? ఇదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్.



# అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ హల్‌చల్

## నల్ల టీషర్టులతో నిరసన.. అరెస్టులు

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందే అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలనలో ఇచ్చిన హామీల అమలును ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి చేరుకున్నారు. నినాదాలు, ప్లకార్డులతో వచ్చిన నేతలను పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం, తోపులాట జరిగింది. నల్ల టీషర్టులతో సభలోకి అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో హరీశ్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిరసనగా తన టీషర్ట్ విప్పి బనియన్‌తో అసెంబ్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. అనిల్ జాదవ్, వివేక్, వేముల ప్రశాంత్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు కూడా టీషర్టులు విప్పి నిరసన తెలిపారు. హరీశ్‌రావును అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకుని తెలంగాణ భవన్‌కు తరలించారు. రాహుల్‌గాంధీ టీషర్టుతో పార్లమెంట్‌కు వెళ్లినప్పుడు అభ్యంతరం లేనప్పుడు, తాము నల్ల టీషర్టులతో నిరసన తెలపడం ఎందుకు తప్పని హరీశ్‌రావు ప్రశ్నించారు. 22ఏ నిషేధిత భూముల అంశాన్ని సభలో ప్రస్తావించేందుకు సిద్ధమైన సమయంలోనే తమను అడ్డుకున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

### కౌరవ సభలా అసెంబ్లీ.. టీషర్టులపై అడ్డంకులా?

### అరెస్టులతో ఉద్రిక్తత.. సర్కారుపై బీఆర్ఎస్ ఫైర్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల వేళ బీఆర్ఎస్ నిరసన ఉద్రిక్తతకు దారితీసింది. హామీల అమలును డిమాండ్ చేస్తూ నినాదాలు ఉన్న టీషర్టులతో అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు ప్రధాన గేటు వద్ద అడ్డుకున్నారు. దీంతో హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీషర్టులు విప్పేశారు. అనంతరం హరీశ్‌రావు, కేటీఆర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మహిళా నేతలు సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. సునీతా లక్ష్మారెడ్డి కంటతడి పెట్టుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. మరోవైపు నల్ల టీషర్టులు వేసుకోవడం నేరం కాదని ఖైరతాబాద్ డీసీపీ శిల్పవల్లి స్పష్టం చేశారు. టీషర్టులపై ఉన్న అభ్యంతరకర పదాల కారణంగానే లోపలికి అనుమతించలేదని తెలిపారు.

వివరాలు2, 6లో..

## కాళేశ్వరంపై బీఆర్ఎస్‌కు ఉత్తమ్ కౌంటర్

### కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారు



కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తాజా వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. మేడిగడ్డ వద్ద పియర్లు కుంగిపోయిన ప్రాజెక్టు దగ్గరకు కేసీఆర్ ఏ ముఖంతో వెళ్తారని ప్రశ్నించారు. కాళేశ్వరం కోసం దాదాపు లక్ష కోట్లు ఖర్చు చేసినా పియర్లు ఎందుకు కుంగిపోయాయో కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిర్మాణం సక్రమంగా జరిగి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కాళేశ్వరం నిర్మాణ లోపాలపై ఇప్పటికే పలు నివేదికలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాళేశ్వరం కోసం ఖర్చు చేసిన లక్ష కోట్లతో ఏడు ప్రాజెక్టులు పూర్తయ్యే అవకాశం ఉండేదని ఉత్తమ్ వ్యాఖ్యానించారు. నీటి సమస్యలకు ఎల్‌నినో ప్రభావంతో పాటు కేసీఆర్ పదేళ్ల పాలనా వైఫల్యం కూడా కారణమని విమర్శించారు. సాగునీటి రంగంపై కేసీఆర్‌కు సరైన అవగాహన లేదని, శాస్త్రీయ ప్రణాళిక కంటే రాజకీయ ప్రచారానికే ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. (వివరాలు 2లో..)



## ఈఎంఐల రూపంలో పార్టీ ఫండ్స్

### డీఎంకేపై సీఎం విజయ్ ఆరోపణలు

#### సర్కారియా రిపోర్ట్.. ఈడీ పత్రాలతో దాడి

తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. డీఎంకే గత పాలనలో పార్టీ ఫండ్స్ పేరుతో కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు వసూలు చేసిందని సీఎం ఆరోపించారు. అవినీతి ఆరోపణలకు ఆధారంగా దశాబ్దాల నాటి సర్కారియా కమిషన్ నివేదికను, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పత్రాలను ఆయన ప్రస్తావించారు. గత ప్రభుత్వంలో పార్టీ ఫండ్స్ పేరుతో కాంట్రాక్టు విలువలో 7.5 నుంచి 10 శాతం వరకు వసూలు చేశారన్న ఈడీ పత్రాల్లోని అంశాలను విజయ్ సభలో ప్రస్తావించారు. (వివరాలు 3లో..)



## ఫీజు బకాయిలపై బీజేపీ పోరు

### పదిరోజుల్లో నాలుగోసారి అరెస్ట్

తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తన పోరాటాన్ని కొనసాగిస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు అన్నారు. ఈ డిమాండ్‌తో గడిచిన పది రోజుల్లో తనను నాలుగోసారి అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. (వివరాలు 2లో..)




## తాతా మధును బర్తరఫ్ చేయాలి

### స్పీకర్‌పై వ్యాఖ్యలతో బీజేపీ డిమాండ్

తెలంగాణ అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు భావిస్తున్న అనుచిత వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారం రేపాయి. స్పీకర్‌పై ఉపయోగించిన భాషను బీజేపీ తీవ్రంగా ఖండించింది. సభలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన అత్యున్నత స్థానంలో ఉన్న స్పీకర్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనన్నారు. తాతా మధు కావాలనే మాట్లాడారా.. లేక ఎవరైనా మాట్లాడించారా అని ప్రశ్నించారు. తాతా మధును తక్షణమే ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. (వివరాలు 2లో..)

## స్పీకర్‌ను ఉద్దేశించి కాదు

### నా మాటలకు వేరే అర్థం వద్దు: తాతా మధు



శాసనసభ వద్ద జరిగిన ఉద్రిక్త పరిణామాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చారు. తాను చేసిన వ్యాఖ్యలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి చేసినవి కాదని స్పష్టం చేశారు. అసెంబ్లీలోకి వెళ్లే సమయంలో తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధులతో పోలీసులకు తోపులాట జరిగిందని తెలిపారు. ఆ సమయంలో తనపై కూడా దాడి జరిగిందని, షర్టు, ప్యాంటు లాగేందుకు, గొంతు నొక్కేందుకు ప్రయత్నించినట్లు అనిపించిందని చెప్పారు. (వివరాలు 2లో..)

## రేవంత్ కుట్రే: కేటీఆర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్లిన ప్రతిపక్ష సభ్యులపై ఉక్కుపాదం మోపారని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో నిరసన తెలిపిన తరహాలోనే తాము నిరసనకు ప్రయత్నించామని, ఎలాంటి అన్‌పార్లమెంటరీ భాష ఉపయోగించలేదని స్పష్టం చేశారు. సీనియర్ మహిళా నేతలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల పోలీసుల వ్యవహారశైలిని కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు. సునీతా లక్ష్మారెడ్డి చీరను పోలీసులు లాగుతున్న సమయంలో కోవా లక్ష్మి అడ్డుకోకపోతే తీవ్ర ప్రమాదం జరిగేదని ఆరోపించారు. ఈ ఘటనతో సునీతమ్మ కన్నీళ్లు పెట్టుకోవడం చూస్తే ఇది శాసనసభ కాదు, దుశ్శాసన సభలా మారిందని వ్యాఖ్యానించారు. ఈ దాడుల వెనుక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుట్ర ఉందని కేటీఆర్ ఆరోపించారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌ను సభకు దూరం చేసి కాంగ్రెస్, బీజేపీ కలిసి నామమాత్రపు చర్చలతో మ్యాచ్‌ఫిక్సింగ్ రాజకీయాలు చేస్తున్నాయని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణలను పోలీసులు పరిశీలిస్తామని డీసీపీ శిల్పవల్లి తెలిపారు.



## కౌరవసభ.. దుశ్శాసన సభ: హరీశ్

తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రస్తుత అసెంబ్లీ ప్రజాస్వామ్యబద్ధంగా సాగడం లేదని, కౌరవసభను తలపిస్తోందని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ చరిత్రలోనే ఇది అత్యంత నల్లరోజని అన్నారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ టీషర్టులతో పార్లమెంట్‌కు వెళ్లారని, తాము టీషర్టులతో అసెంబ్లీకి ఎందుకు రాకూడదని ప్రశ్నించారు. తమ టీషర్టులపై ప్రభుత్వ హామీలు అమలు చేయాలనే డిమాండ్ మాత్రమే ఉందని చెప్పారు. ప్రతిపక్షం సభకు వస్తే ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుందనే భయంతోనే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు అమానుషంగా వ్యవహరించారని, సునీతా లక్ష్మారెడ్డి చీర లాగడం, సబితా ఇంద్రారెడ్డి గొంతు నొక్కడం వంటి ఘటనలు జరిగాయని హరీశ్‌రావు ఆరోపించారు. జగదీశ్‌రెడ్డిని కిందపడేసి తొక్కేందుకు ప్రయత్నించారని, పలువురు నేతలకు గాయాలయ్యాయని తెలిపారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలు వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ దాడులు చేశారని విమర్శించారు.

## సీతక్క మాటలకు స్పీకర్ కంటతడి

### అమ్మపై వ్యాఖ్యలతో ఆవేదన

తెలంగాణ అసెంబ్లీలో సోమవారం భావోద్వేగ ఘటన చోటుచేసుకుంది. అసెంబ్లీ సమావేశాలకు ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను పంచాయతీరాజ్ మంత్రి దనసరి సీతక్క తీవ్రంగా ఖండించారు.




## కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందే

ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. స్పీకర్ స్థానం రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఒకటని, సీఎం నుంచి సాధారణ ఎమ్మెల్యే వరకు ప్రతి ఒక్కరూ ఆ పదవిని గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు. స్పీకర్ మనసు గాయపడేలా, ఆయన కుటుంబాన్ని కించపరిచేలా మాట్లాడటం క్షమించరాని విషయమని అన్నారు.






### కోటి ఓట్ల తొలగింపు:

## రేవంత్ ఫైర్

#### ఎస్ఐఆర్‌పై సీఎం సంచలన ఆరోపణలు

తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని, బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను గుర్తించి వారి ఓట్లపై ప్రత్యేక నిఘా పెట్టారని ఆరోపించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలిస్తూ వ్యతిరేక ఓటర్లను గుర్తిస్తున్నారని విమర్శించారు. (వివరాలు 2లో..)

## తెలంగాణ 'సర్' గడువు మరోసారి పొడిగింపు

### అభ్యంతరాలకు అక్టోబర్ 7 వరకు ఛాన్స్

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ 'సర్' ప్రక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి గడువు పెంచింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 7 వరకు అవకాశం కల్పిస్తూ సవరించిన షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించింది.




## ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

### పోలీసులకు హైకోర్టు ఆదేశాలు




అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవద్దని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఎమ్మెల్యేలు ఏవైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కే ఉంటుందని పేర్కొంది. అసెంబ్లీ సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న ఉద్రిక్త పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.




## బెంగాల్‌లో మాంసం మంటలు

- దుర్గా పూజలో మీట్‌కు గ్రీన్ సిగ్నల్
- బాబా మాటకు బీజేపీ చీఫ్ చెక్
- ధీరేంద్ర శాస్త్రి వ్యాఖ్యలతో రగడ

పశ్చిమ బెంగాల్‌లో దుర్గా పూజ సందర్భంగా మాంసాహారం, మద్యం దుకాణాలపై బాగేశ్వర్ ధామ్ పీఠాధిపతి ధీరేంద్ర శాస్త్రి చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. హౌరాలో జరిగిన ప్రవచనంలో దుర్గా విగ్రహాల సమీపంలో దుర్గా పూజ సమయంలో మాంసాహారం విక్రయాలను నిలిపివేయాలని, హిందువులు నవరాత్రి ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. దుర్గా పూజ సమయంలో మాంసాహారం తినేవారిని అపవిత్రులుగా అభివర్ణించినట్లు కూడా ఆయన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి.



## ఎయిర్‌పోర్టులో యూట్యూబర్ నందన అరెస్ట్

### లుక్‌అవుట్ నోటీసుతో పోలీసులు అదుపులోకి

హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రముఖ యూకేకు చెందిన తెలుగు యూట్యూబర్ రామ నందనను ఆర్జీఐఏ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లాలో నమోదైన చీటింగ్ కేసుకు సంబంధించి జారీ చేసిన లుక్‌అవుట్ నోటీసు ఆధారంగా ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. 'నందూస్ వరల్డ్' పేరుతో యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్న నందనపై ఆమె భర్త జగర్లమూడి మధుకర్, ఆయన తండ్రి మోహన్‌రావుతో కలిసి మోసానికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి. (వివరాలు 5లో..)

# సీతక్క మాటలకు స్పీకర్ కంటతడి

## అమ్మపై వ్యాఖ్యలతో ఆవేదన

తెలంగాణ అసెంబ్లీలో సోమవారం భావోద్వేగ ఘటన చోటుచేసుకుంది. అసెంబ్లీ సమావేశాలకు ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాటా మధుసూదన్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను పంచాయతీరాజ్ మంత్రి దనసరి సీతక్క తీవ్రంగా ఖండించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తల్లిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని సీతక్క సభలో ఆవేదన వ్యక్తం చేశారు. మాట్లాడుతున్న సమయంలో సీతక్క కూడా భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆ దృశ్యం చూసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సైతం కన్నీళ్లు ఆపుకోలేకపోయారు. కర్చీఫ్‌తో కళ్లను తుడుచుకుంటూ కొద్దిసేపు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. సభలో చోటుచేసుకున్న ఈ ఘటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**మధుపై చర్యలకు సీతక్క డిమాండ్**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాటా మధుసూదన్‌ను వెంటనే శాసనమండలి నుంచి సస్పెండ్ చేయాలని సీతక్క డిమాండ్ చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈ అంశంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా మధుసూదన్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సభ వాయిదా అనంతరం మీడియాతో మాట్లాడిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.. ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని తెలిపారు. గత ఐదేళ్లుగా సీతక్క తనకు రాఖీ కడుతున్నారని గుర్తుచేశారు. తనను సోదరుడిగా భావించే సీతక్క సభలో కన్నీళ్లు పెట్టుకోవడం చూసి తాను కూడా భావోద్వేగాన్ని నియంత్రించుకోలేకపోయానని చెప్పారు. మధుసూదన్ వ్యాఖ్యలపై అసెంబ్లీలో తీర్మానం చేసి శాసనమండలికి పంపిస్తామని స్పష్టం చేశారు.

# కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందే



ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. స్పీకర్ స్థానం రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఒకటని, సీఎం నుంచి సాధారణ ఎమ్మెల్యే వరకు ప్రతి ఒక్కరూ ఆ పదవిని గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు. స్పీకర్ మనసు గాయపడేలా, ఆయన కుటుంబాన్ని కించపరిచేలా మాట్లాడటం క్షమించరాని విషయమని అన్నారు. ఈ ఘటనకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడితో రాజీనామా చేయించాలని, అవసరమైతే పార్టీ సభ్యత్వం రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్‌ను అవమానించడం దళిత ప్రజాప్రతినిధులందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నానని సీఎం వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక వైఖరిని అవలంబిస్తోందని ఆరోపిస్తూ, తెలంగాణ ఏర్పడితే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పిన హామీ నుంచి మూడెకరాల భూమి వరకు పలు అంశాలను ప్రస్తావించారు.



# ఫీజు బకాయిలపై బీజేపీ పోరు

**పదిరోజుల్లో నాలుగోసారి అరెస్ట్**

తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తన పోరాటాన్ని కొనసాగిస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు అన్నారు. ఈ డిమాండ్‌తో గడిచిన పది రోజుల్లో తనను నాలుగోసారి అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థుల గొంతుకగా నిలబడిన వారిని అరెస్ట్ చేయడం ద్వారా సమస్యను పరిష్కరించలేరని స్పష్టం చేశారు. ఫీజు బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం సరికాదని మండిపడ్డారు.

**అరెస్టులతో గొంతు నొక్కలేరు**

విద్యార్థుల హక్కులు, కెరీర్ కోసం ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ద్వారా ప్రజా ఉద్యమాలను అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని రామచందర్‌రావు ఆరోపించారు. నిరసన గొంతులను అణచివేసిన ప్రభుత్వాలకు ప్రజలే తగిన సమాధానం చెప్పిన చరిత్ర ఉందని పేర్కొన్నారు. అరెస్టులతో తెలంగాణ విద్యార్థుల గళాన్ని ఆపలేరని తేల్చిచెప్పారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తం విడుదలయ్యే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

# కాళేశ్వరంపై బీఆర్ఎస్‌కు ఉత్తమ్ కౌంటర్

- కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారు
- సాగునీటి రంగంపై కేసీఆర్‌కు సరైన అవగాహన లేదని, శాస్త్రీయ ప్రణాళిక కంటే రాజకీయ ప్రచారానికే ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు.
- పెండింగ్ ప్రాజెక్టులపై ప్రశ్నలు



నిర్మాణం సక్రమంగా జరిగి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కాళేశ్వరం నిర్మాణ లోపాలపై ఇప్పటికే పలు నివేదికలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాళేశ్వరం కోసం ఖర్చు చేసిన లక్ష కోట్లతో ఏడు ప్రాజెక్టులు పూర్తయ్యే అవకాశం ఉండేదని ఉత్తమ్ వ్యాఖ్యానించారు. నీటి సమస్యలకు ఎల్‌నినో ప్రభావంతో పాటు కేసీఆర్ పదేళ్ల పాలనా వైఫల్యం కూడా కారణమని విమర్శించారు. సాగునీటి రంగంపై కేసీఆర్‌కు సరైన అవగాహన లేదని, శాస్త్రీయ ప్రణాళిక కంటే రాజకీయ ప్రచారానికే ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు.

కేసీఆర్ హయాంలో సాగునీటి శాఖ వ్యవస్థ దెబ్బతిన్నదని ఉత్తమ్ ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీని పూర్తి కాకుండా అడ్డుకున్నది ఎవరు? జూరాల, డిండి ప్రాజెక్టులను పదేళ్ల పాటు ఎందుకు నిర్లక్ష్యం చేశారు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. పెండింగ్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి ఉంటే లక్షల ఎకరాలకు సాగునీరు అందేదన్నారు. సాగునీటి రంగంలో కేసీఆర్ పనితీరు సున్నా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత నీటి కష్టాలపై మాట్లాడే ముందు గత పదేళ్ల పాలనకు కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం పాదయాత్ర చేయడం కంటే కేసీఆర్ ఇంట్లో విశ్రాంతి తీసుకోవడం మంచిదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యంపై బాధ్యత వహించకుండా రాజకీయ పర్యటనలకు వెళ్లడం ప్రజలను ఆకట్టుకోదని అన్నారు.

**బూతుల రాజకీయాలపై తీవ్ర విమర్శలు**

రాష్ట్ర శాసనసభలో మీడియాతో మాట్లాడిన ఉత్తమ్.. తెలంగాణతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ భాష దిగజారడానికి కేసీఆరే కారణమని ఆరోపించారు. గతంలో బూతుల భాషను ఉపయోగించినప్పుడు కేసీఆర్ తనను తాను హీరోగా భావించారని, ఇప్పుడు అదే తరహా భాష తనపై ప్రయోగిస్తే మాత్రం నానా యాగీ చేస్తున్నారని విమర్శించారు. రాజకీయాల్లో బూతుల సంస్కృతికి బీజం వేసింది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ఇంత దిగజారిన రాజకీయ భాషను ఎప్పుడూ చూడలేదని ఉత్తమ్ పేర్కొన్నారు. రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని, ప్రజాస్వామ్యానికి కనీస మర్యాద పాటించాలని సూచించారు. కాళేశ్వరం విషయంలో వాస్తవాలను ప్రజల ముందు ఉంచకుండా పాదయాత్రలు చేయడం వల్ల ప్రయోజనం లేదని స్పష్టం చేశారు.

# అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ హల్‌చల్

## నల్ల టీషర్టులతో నిరసన.. అరెస్టులు

**మహిళా ఎమ్మెల్యేలపై దాడుల ఆరోపణలు**

పోలీసులతో జరిగిన తోపులాటలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతికి, నుదిటికి గాయాలైనట్లు పార్టీ నేతలు తెలిపారు. పోలీసులు అతి చేయవద్దని



కేటీఆర్ హెచ్చరించారు. మరోవైపు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అసెంబ్లీ గేటు వద్ద కిందపడిపోయారని, కొద్దిసేపు స్పృహ కోల్పోయినట్లు బీఆర్ఎస్ నేతలు వెల్లడించారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తన చీరను పోలీసులు లాగారని, బూట్లతో తొక్కారని ఆరోపిస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లారని హరీశ్‌రావు ఆరోపించారు. మహిళా ప్రజాప్రతినిధులతో ఇలాంటి ప్రవర్తన దారుణమని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం అడ్డుకుంటోందని విమర్శించారు.

**రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపు**

ఈ ఘటనపై బీఆర్ఎస్ ప్రభుత్వం తీరును తీవ్రంగా తప్పుబట్టింది. హామీల అమలు, 22ఏ నిషేధిత భూముల వ్యవహారం సహా ప్రజా సమస్యలను ప్రశ్నించకుండా ప్రతిపక్షాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ సభ్యులు సభలో లేని సమయంలో 22ఏ అంశంపై చర్చించడం సరికాదని అన్నారు. తమపై అవినీతి ఆరోపణలు తప్పని భావిస్తే,





బీఆర్ఎస్ సభ్యులు సభకు వచ్చిన తర్వాతే ఈ అంశంపై చర్చించాలని ప్రభుత్వానికి సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు సభలో బయటపడతాయనే భయంతోనే తమను అడ్డుకున్నారని ఆరోపించారు. మహిళా ప్రజాప్రతినిధులపై పోలీసుల తీరును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. అసెంబ్లీ గేటు వద్ద జరిగిన అరెస్టులు, తోపులాట, గాయాల ఘటనలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు.




# తాతా మధును బర్తరఫ్ చేయాలి

## స్పీకర్‌పై వ్యాఖ్యలతో బీజేపీ డిమాండ్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ వ్యవహారంపై వెంటనే సభకు క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు. ఇదే అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి కూడా తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. మధుపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌పై జరిగిన అవమానంపై మంత్రి సీతక్క సభలోనే భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కూడా తీవ్ర మనస్తాపంతో కంటతడి పెట్టుకోవడంతో సభలో వాతావరణం ఒక్కసారిగా ఉద్విగ్నంగా మారింది.

**22-ఏ భూములపై ఏలేటి నిలదీత**

స్పీకర్ వివాదంతో పాటు 22ఏ నిషేధిత భూముల వ్యవహారాన్ని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సభలో ప్రస్తావించారు. 22ఏ భూముల్లో జరిగిన అక్రమాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాధ్యత వహించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారులపై నెపం వేసి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ భూకుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టమైన హామీ ఇస్తేనే నిరసన విరమిస్తామని ఏలేటి ప్రకటించారు. ప్రభుత్వం నేరుగా సమాధానం చెప్పకుండా ఇతర అంశాలను తెరపైకి తెస్తూ డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ధరణి వ్యవహారంపై నిజంగానే ఫోరెన్సిక్ ఆడిట్ జరిగిందా అని ప్రశ్నించిన ఆయన.. ఆడిట్ జరిగి ఉంటే నివేదికలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. స్పీకర్‌పై వ్యాఖ్యల వివాదం, భూకుంభకోణం ఆరోపణలు ఒకే రోజు అసెంబ్లీలో రాజకీయ వేడిని మరింత పెంచాయి.

# స్పీకర్‌ను ఉద్దేశించి కాదు

## నా మాటలకు వేరే అర్థం వద్దు: తాతా మధు



శాసనసభ వద్ద జరిగిన ఉద్రిక్త పరిణామాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చారు. తాను చేసిన వ్యాఖ్యలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి చేసినవి కాదని స్పష్టం చేశారు. అసెంబ్లీలోకి వెళ్లే సమయంలో తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధులతో పోలీసులకు తోపులాట జరిగిందని తెలిపారు. ఆ సమయంలో తనపై కూడా దాడి జరిగిందని, షర్టు, ప్యాంటు లాగేందుకు, గొంతు నొక్కేందుకు ప్రయత్నించినట్లు అనిపించిందని చెప్పారు. కొంతమంది తనను దుర్భాషలాడారని పేర్కొన్నారు. ఈ పరిణామాలతో తీవ్ర ఆవేదనకు గురై తనపై దాడి చేసింది ఎవరు? తన దుస్తులు లాగేందుకు ఎవరు ప్రయత్నించారు? అలా చేయమని ఎవరు ఆదేశించారు? అని ప్రశ్నించినట్లు వివరించారు. ఆ వ్యాఖ్యలను స్పీకర్‌ను ఉద్దేశించి చేసినవిగా భావించడం సరికాదన్నారు. స్పీకర్ వ్యవస్థపై, వ్యక్తిగతంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై తనకు ఎంతో గౌరవం ఉందని తాతా మధు తెలిపారు.

**అవసరమైతే వ్యాఖ్యలు వెనక్కి**

తన మాటల్లో ఏదైనా స్పీకర్‌ను ఉద్దేశించినట్లు భావిస్తే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని, అందుకు విచారం వ్యక్తం చేస్తున్నానని తాతా మధు ప్రకటించారు. అసలు సమస్యను పక్కనపెట్టి తన వ్యాఖ్యల చుట్టూ వివాదం నడపడం కంటే, అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనపై దృష్టి పెట్టాలని కోరారు. మహిళా ఎమ్మెల్యేలతో పోలీసులు వ్యవహరించిన తీరుపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ సీనియర్ నాయకులను పోలీసులు అక్కడి నుంచి తీసుకెళ్లారని తెలిపారు. ప్రజలచే ఎన్నికైన ప్రజాప్రతినిధులతో వ్యవహరించే విషయంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై జరిగిన ఘటనకు ప్రభుత్వం స్పందించాలని కోరారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్‌రెడ్డి ఈ వ్యవహారంపై దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికార, ప్రతిపక్షాల మధ్య ఈ ఘటనపై భిన్న వాదనలు కొనసాగుతున్న వేళ తాతా మధు తాజా వివరణ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# కోటి ఓట్ల తొలగింపు: రేవంత్ ఫైర్

**ఎస్ఐఆర్‌పై సీఎం సంచలన ఆరోపణలు**

తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని, బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను గుర్తించి వారి ఓట్లపై ప్రత్యేక నిఘా పెట్టారని ఆరోపించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలిస్తూ వ్యతిరేక ఓటర్లను గుర్తిస్తున్నారని విమర్శించారు. కొడంగల్ నియోజకవర్గంలో వలస వెళ్లిన పేదల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని, 81 వేల ఓట్లను 'అనామలీస్' జాబితాలో చేర్చారని తెలిపారు. బీజేపీ వ్యతిరేక ఓట్లు కేవలం మైనారిటీలవేనని భావించవద్దని, పేదలు, గిరిజనుల ఓట్లపైనా ప్రభావం పడే ప్రమాదం ఉందని రేవంత్ హెచ్చరించారు. ఓటర్ల జాబితాలో మార్పులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికలు సమీపించిన తర్వాత స్పందిస్తే ఆలస్యమవుతుందని, గెలుపోటములను నిర్ణయించే కీలక ప్రక్రియగా ఎస్ఐఆర్ మారవచ్చని అన్నారు. కోటి ఓట్లు తొలగిస్తే 2029 ఎన్నికల్లో బీజేపీకి భారీ ప్రయోజనం కలుగుతుందని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై లౌకిక శక్తులన్నీ ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

**సారంపల్లి సేవలను గుర్తుచేసిన సీఎం**

రవీంద్రభారతిలో జరిగిన రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభలో రేవంత్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. రైతుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సారంపల్లి మరణం రైతాంగానికి తీరని లోటని అన్నారు. భూమి సారం నుంచి నీరు, విత్తనం, పెట్టుబడి, పంట, గిట్టుబాటు ధర వరకు వ్యవసాయంపై ఆయనకు సమగ్ర అవగాహన ఉండేదని గుర్తుచేశారు. ఆయన రాసిన పుస్తకాలను వ్యవసాయంపై అవగాహన కోసం చదివానని చెప్పారు. రైతు సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు ఉద్యమాల పోరాటాల వల్లే పేదలు, కార్మికులు, రైతులకు అనేక హక్కులు దక్కాయని రేవంత్ పేర్కొన్నారు. అసైన్డ్ భూములు, పోడు పట్టాల కోసం కమ్యూనిస్టులు పోరాడితే వాటికి పరిష్కారాలు చూపడంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కీలక పాత్ర పోషించాయని అన్నారు. ఎస్ఐఆర్‌పై ప్రధాన ప్రతిపక్షం తొలుత స్పందించినా, ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. బీజేపీ చర్యలను ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రతిపక్షంపై ఉందన్నారు. 2029లో మోదీ ఓటమికి ప్రస్తుత ఓటర్ల జాబితానే పునాది అవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.





# తెలంగాణ 'సర్' గడువు మరోసారి పొడిగింపు

**అభ్యంతరాలకు అక్టోబర్ 7 వరకు ఛాన్స్**

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ 'సర్' ప్రక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి గడువు పెంచింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 7 వరకు అవకాశం కల్పిస్తూ సవరించిన షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించింది. గత షెడ్యూల్ ప్రకారం ఈ ప్రక్రియ సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉండగా, మరింత సమయం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఈసీకి వేర్వేరుగా లేఖలు రాశారు. ఈ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ఎన్నికల సంఘం గడువును మరోసారి పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 7 వరకు వచ్చే అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరించి వాటిని పరిశీలించి పరిష్కరిస్తారు. అనంతరం నవంబర్ 9న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నారు. ఈ నిర్ణయంతో ఓటరు జాబితాలో పేరు లేని వారు కొత్తగా నమోదు చేసుకునేందుకు, ఇప్పటికే ఉన్న వివరాల్లో తప్పులు ఉంటే సరిచేసుకునేందుకు అదనపు సమయం లభించింది. ఎన్నికల ప్రక్రియలో ఓటు హక్కు కీలకమైన నేపథ్యంలో, అర్హులైన ప్రతి ఒక్కరూ గడువులోగా తమ వివరాలను పరిశీలించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

## పోలీసులకు హైకోర్టు ఆదేశాలు

అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవద్దని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఎమ్మెల్యేలు ఏవైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కే ఉంటుందని పేర్కొంది. అసెంబ్లీ సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న ఉద్రిక్త పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. శాసనసభ్యులను అడ్డుకోవడం, వారిపై పోలీసు చర్యలు చేపట్టడం తగదని స్పష్టం చేసింది. ఇదే వ్యవహారంపై రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అసెంబ్లీ వద్ద మహిళా ఎమ్మెల్యేలపై దాడి చేశారన్న ఆరోపణల నేపథ్యంలో సంబంధిత పోలీసు అధికారులను గుర్తించాలని ఆదేశించింది. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. మొత్తం పరిణామాలపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీని ఆదేశించిన హైకోర్టు, తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాలపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# గుడ్ న్యూస్

## గ్యాస్ వినియోగదారులకు ఉపశమనం

- ఎల్పీజీ బుకింగ్ గ్యాప్ 25 రోజులకు కుదింపు



దేశవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరా పరిస్థితి మెరుగుపడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలన్నింటిలో దేశీయ ఎల్పీజీ సిలిండర్ రీఫిల్ బుకింగ్‌కు 25 రోజుల వ్యవధిని ఒకే విధంగా అమలు చేయాలని కేంద్ర పెట్రోలియం సహజవాయువు మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ నిర్ణయం సెప్టెంబర్ 7 నుంచే తక్షణం అమల్లోకి వచ్చింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థలు కొత్త నిబంధనను అమలు చేయనున్నాయి. గతంలో పట్టణ వినియోగదారులకు 25 రోజులు, గ్రామీణ వినియోగదారులకు 45 రోజుల బుకింగ్ గ్యాప్ ఉండేది. 2026 ఫిబ్రవరిలో పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ఎల్పీజీ సరఫరాపై ఒత్తిడి పెరగడంతో డిమాండ్‌ను నియంత్రించేందుకు ఈ తాత్కాలిక నిబంధన తీసుకొచ్చారు. ప్రస్తుతం ఎల్పీజీ రీఫిల్ బ్యాక్‌లాగ్ గణనీయంగా తగ్గడంతో గ్రామీణ వినియోగదారులపై ఉన్న అదనపు 20 రోజుల పరిమితిని కేంద్రం తొలగించింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో సిలిండర్ అవసరమైన వినియోగదారులకు మరింత సౌలభ్యం కలగనుంది.

### సరఫరా మెరుగుదలతో నిబంధన మార్పు

కేంద్ర మంత్రి సురేశ్ గోపీ కూడా ఈ మార్పును ధ్రువీకరించారు. దేశీయ ఎల్పీజీ వినియోగదారులందరికీ ఇకపై 25 రోజుల రీఫిల్ బుకింగ్ వ్యవధినే వర్తింపజేయాలని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలను కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని ఆయన తెలిపారు. పశ్చిమాసియా ఘర్షణల సమయంలో సరఫరాపై ఏర్పడిన ఒత్తిడి కారణంగానే పట్టణ, గ్రామీణ వినియోగదారులకు వేర్వేరు గ్యాప్‌లు విధించాల్సి వచ్చిందని వివరించారు. ఇప్పుడు సరఫరా వ్యవస్థలో పరిస్థితులు మెరుగుపడటంతో ప్రాంతాల ఆధారంగా ఉన్న తేడాను తొలగించి దేశవ్యాప్తంగా ఒకే నిబంధనను అమలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయం ముఖ్యంగా గ్రామీణ కుటుంబాలకు ఉపశమనంగా మారనుంది. గతంలో 45 రోజుల వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఉండగా.. ఇకపై 25 రోజుల తర్వాతే తదుపరి సిలిండర్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. దీంతో గృహ అవసరాలకు ఎల్పీజీపై ఆధారపడే వినియోగదారులకు రీఫిల్ లభ్యత విషయంలో వెసులుబాటు పెరగనుంది. సరఫరా ఒత్తిడి తగ్గడం, బ్యాక్‌లాగ్‌లు గణనీయంగా తగ్గడం నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది.

# ఈఎంఐల రూపంలో పార్టీ ఫండ్స్

- డీఎంకేపై సీఎం విజయ్ ఆరోపణలు
- సర్కారియా రిపోర్ట్.. ఈడీ పత్రాలతో దాడి

తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. డీఎంకే గత పాలనలో పార్టీ ఫండ్స్ పేరుతో కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు వసూలు చేసిందని సీఎం ఆరోపించారు. అవినీతి ఆరోపణలకు ఆధారంగా దశాబ్దాల నాటి సర్కారియా కమిషన్ నివేదికను, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పత్రాలను ఆయన ప్రస్తావించారు. గత ప్రభుత్వంలో పార్టీ ఫండ్స్ పేరుతో కాంట్రాక్టు విలువలో 7.5 నుంచి 10 శాతం వరకు వసూలు చేశారన్న ఈడీ పత్రాల్లోని అంశాలను విజయ్ సభలో ప్రస్తావించారు. ఈ వసూళ్లు లోన్ ఈఎంఐల్లా విడతల వారీగా లంచాలు తీసుకున్నట్టుగా ఉన్నాయని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో ఎం.కె. స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్, సెంథిల్ బాలాజీ నేరుగా లబ్ధిదారులుగా ఉన్నారని ఈడీ పేర్కొన్నట్లు విజయ్ తెలిపారు. ఇవి తన వ్యక్తిగత ఆరోపణలు కావని, అధికారిక పత్రాల్లో ఉన్న అంశాలను మాత్రమే సభ ముందుంచుతున్నానని స్పష్టం చేశారు. రతీష్ వ్యవహారాన్ని కూడా ప్రస్తావించిన విజయ్.. ఆయన దుబాయ్‌లో ఎందుకు ఉన్నారని, గత ప్రభుత్వంతో ఆయనకు ఉన్న సంబంధాలేంటని ప్రశ్నించారు.



### మహిళలపై వ్యాఖ్యలకు చెక్

అసెంబ్లీలో మహిళల గౌరవం అంశాన్ని కూడా విజయ్ బలంగా ప్రస్తావించారు. మహిళలపై నేరాలు, పిల్లలపై దాడులు, డ్రగ్స్ ముప్పుపై ప్రభుత్వం ఏమాత్రం సహించబోదని స్పష్టం చేశారు. నేరం చేసిన వ్యక్తి ఏ పార్టీకి చెందినవాడైనా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని చెప్పారు. మహిళలను ఉద్దేశించి డబుల్ మీనింగ్ వ్యాఖ్యలు చేయడం ఆపాలని సూచించారు. "మహిళల గురించి మాట్లాడే ముందు మీ ఇంట్లోని మహిళలను గుర్తు చేసుకోండి" అనే రీతిలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఇటీవలి రాజకీయ వివాదాలకు సంబంధించి చేసినవిగా భావిస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై డీఎంకే చేస్తున్న విమర్శలను విజయ్ తిప్పికొట్టారు. గత మూడు నెలల్లో జరిగిన అనేక నేరాలు పాత కక్షలు, ప్రతీకార ఘటనల కారణంగానే జరిగాయని వివరించారు. పోలీసు వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెబుతూ.. పోలీసులు ప్రజలకు రక్షకులుగా ఉండాలి, అధికార కేంద్రంగా మారకూడదని అన్నారు. చట్టాన్ని గౌరవించే వారికి పోలీసులు మిత్రులుగా, చట్టాన్ని ఉల్లంఘించే వారికి కఠినంగా ఉండాలని సూచించారు. కోయంబత్తూరులో కాలేజీ విద్యార్థి హత్య కేసులో 36 మందిని అరెస్టు చేసినట్లు కూడా సభకు వెల్లడించారు.

### డీఎంకే వాకౌట్.. బయట ఎదురుదాడి

విజయ్ ఆరోపణలతో డీఎంకే సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ పోడియం చుట్టూ చేరి నిరసన చేపట్టి, సభ నుంచి వాకౌట్ చేశారు. వెంటనే తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేసినా స్పీకర్ తొలుత అనుమతించలేదు. పరిస్థితుల నేపథ్యంలో అనుమతి ఇవ్వడం సాధ్యం కాదని స్పీకర్ స్పష్టం చేయడంతో డీఎంకే సభ్యులు బయటకు వెళ్లారు. అనంతరం ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ మీడియాతో మాట్లాడుతూ విజయ్ ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు పాత విషయాలను ప్రస్తావిస్తున్నారని విమర్శించారు. "నేటి హత్యలు, శాంతిభద్రతలపై ప్రశ్నిస్తే.. విజయ్ 1960లు, 1970ల నాటి అంశాలు మాట్లాడుతున్నారు" అంటూ ఎద్దేవా చేశారు. సర్కారియా కమిషన్, ఈడీ ప్రస్తావనలు కేవలం ఆరోపణలేనని పేర్కొన్నారు. విజయ్ తమ ప్రభుత్వ గత మూడు నెలల పనితీరు, భవిష్యత్ ప్రణాళికలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డీఎంకే అధికార ప్రతినిధి సరవణన్ అన్నాదురై కూడా విజయ్‌పై ఎదురుదాడి చేశారు. మొత్తంగా సభలో విజయ్ చేసిన అవినీతి ఆరోపణలు.. డీఎంకే నిరసన, వాకౌట్‌తో తమిళ రాజకీయాల్లో కొత్త పోరుకు తెరతీశాయి. ప్రభుత్వం వర్సెస్ ప్రతిపక్షం పోరు ఇప్పుడు గత అవినీతి ఆరోపణల నుంచి ప్రస్తుత శాంతిభద్రతలు, పాలనా వైఫల్యాల వరకు విస్తరించే పరిస్థితి కనిపిస్తోంది.



### డీఎస్సీపై సీబీఐ దర్యాప్తుకు

# ఎందుకు భయం?

మెగా డీఎస్సీ నియామకాలు సక్రమంగా జరిగితే స్వతంత్ర దర్యాప్తును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ఎందుకు వెనుకడుగు వేస్తోందని వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రశ్నించారు. టెట్ రాయకుండానే టీచర్ ఉద్యోగం ఎలా వచ్చింది? సాఫ్ట్‌బాల్ సంఘానికి చెందిన వ్యక్తి భార్యకు ఉద్యోగం ఎలా దక్కింది? అంటూ ఆయన నిలదీశారు. డీఎస్సీపై ఫిర్యాదులు చేసిన 30 వేల మందితో బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. నిజాలు బయటపడతాయనే భయంతోనే సోషల్ మీడియా ఖాతాలను బ్లాక్ చేస్తున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారని ఆరోపించారు. లోకేష్ నేతృత్వంలోని విద్యాశాఖలో జరిగిన వ్యవహారాలపై సమగ్ర విచారణ అవసరమని అన్నారు. మరోవైపు టీడీపీ ఎన్నికల్లో పోలీసుల అండ, డబ్బు బలాన్ని నమ్ముకుంటోందని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రజలకు చేసిన మేలును వివరించి ఎన్నికల్లోకి వెళ్తుందని తెలిపారు. సాగు, తాగునీటి సమస్యలపై కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాయలసీమ రిజర్వాయర్లకు నీరు అందకపోవడాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్ని కేసులు, వేధింపులు ఎదురైనా కార్యకర్తలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.

## ఏపీ రాజకీయాల్లో మూడో ప్రత్యామ్నాయం!

### అమరావతికిఓకే.. సీఎం అభ్యర్థిని కాదు

అమరావతిని ఏపీ రాజధానిగా అంగీకరించడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా అమరావతినే రాజధానిగా అంగీకరించి తీరాల్సిందే అన్నారు. త్వరలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించిన ఆయన.. పార్టీ జెండా, అజెండా ప్రకటించే ముందు రాష్ట్ర సమస్యలను ప్రజల ముందుంచుతానని తెలిపారు. తాను సీఎం అభ్యర్థిని కాదని, బాల్‌ఠాక్రే తరహాలో మెంటర్‌గా మాత్రమే పార్టీకి దిశానిర్దేశం చేస్తానని స్పష్టం చేశారు. తన కుటుంబ సభ్యులకు పార్టీ పదవులు ఉండవని తేల్చిచెప్పారు.

### 66 శాతం యువతకు ప్రాధాన్యం

టీడీపీపీని అప్పుల ఊబి నుంచి బయటకు తీసుకురావడంతో పాటు పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధి బాట పట్టించడమే కొత్త పార్టీ లక్ష్యమని విజయసాయిరెడ్డి చెప్పారు. రాష్ట్ర విభజన సమయంలో రూ.1.02 లక్షల కోట్లుగా ఉన్న అప్పులు రూ.12 లక్షల కోట్లకు ఎలా చేరాయి? ఆ డబ్బు ఎక్కడికి వెళ్లింది? అని ప్రశ్నించారు. నిత్యావసర ధరలు, విద్యుత్ ఛార్జీలు, ఇంటి అద్దెలను నియంత్రించడంపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. కేవలం రెడ్డి, కమ్మ వర్గాలకే సీఎం పదవులు పరిమితం కావాలా అని ప్రశ్నించిన ఆయన.. బీసీలతో పాటు అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తామని, పార్టీలో 66 శాతం ప్రాధాన్యం యువతకే ఇస్తామని ప్రకటించారు.



### టీడీపీ, వైసీపీపై ఘాటు విమర్శలు

రాష్ట్రంలో ప్రస్తుతం మూడో రాజకీయ ప్రత్యామ్నాయం అవసరమని విజయసాయిరెడ్డి అన్నారు. టీడీపీ, వైసీపీలు ఫ్యాక్షన్ కుటుంబ రాజకీయ పార్టీలుగా మారాయని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కంటే అధికార, సంపదపై ఆధిపత్యం కోసం రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని విమర్శించారు. జనసేనపై కూడా ప్రజా సమస్యలపై స్పందించే పరిస్థితి లేదని అన్నారు. పోలీసు వ్యవస్థ సైతం రాజకీయ పార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. "ప్రజలకు గోరంత.. తమకు కొండంత" అన్న చందంగా పాలన సాగుతోందని వ్యాఖ్యానించారు. ఆరు కోట్ల మంది ప్రజల ప్రయోజనాలను కేంద్రంగా చేసుకుని కొత్త రాజకీయ శక్తిని నిర్మించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి బలమైన ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను అందించడమే తన లక్ష్యమని విజయసాయిరెడ్డి తెలిపారు.

### రూ.500 కోట్ల డీల్..

# ఉడాన్ దూకుడు

- లింక్ కొనుగోలుతో బీ2బీ మార్కెట్‌లో బిగ్ మూవ్



స్విగ్గీకి చెందిన లింక్ లాజిస్టిక్స్‌ను బీ2బీ ఈకామర్స్ సంస్థ ఉడాన్ రూ.500 కోట్ల విలువైన ఒప్పందంతో కొనుగోలు చేయనుంది. రిటైల్ వస్తువుల పంపిణీలో లింక్‌కు ఉన్న అనుభవం, ఉడాన్‌కు ఉన్న టెక్నాలజీ, విస్తృత వ్యాపార నెట్‌వర్క్ కలవడంతో ఉడాన్ స్థాయి మరింత పెరగనుంది. ఈ ఒప్పందంలో భాగంగా స్విగ్గీకి ఉడాన్ మాతృసంస్థలో 2.8 శాతం వాటా లభించనుంది. అదనంగా స్విగ్గీ రూ.75 కోట్ల పెట్టుబడి పెట్టి మరో 0.4 శాతం వాటా పొందనుంది. అంటే లింక్ వ్యాపారాన్ని స్విగ్గీ నేరుగా కొనసాగించకుండా, ఉడాన్‌లో వాటాదారుగా మారనుంది. దేశంలోని కీలక వినియోగ మార్కెట్లలో తన కార్యకలాపాలను విస్తరించేందుకు లింక్ సామర్థ్యాలు ఉపయోగపడతాయని ఉడాన్ సీఈఓ వైభవ్ గుప్తా తెలిపారు. బీ2బీ ఈకామర్స్‌కు భారత్‌లో భారీ అవకాశాలు ఉన్నాయని, ఈ డీల్ తమ వృద్ధికి కీలక అడుగని ఆయన పేర్కొన్నారు.

### ఆర్థికంగా బలపడుతున్న ఉడాన్

ఉడాన్ వ్యాపారంలోనూ ఇటీవల గణనీయమైన పురోగతి కనిపిస్తోంది. 2023 చివరి త్రైమాసికం నుంచి 2026 తొలి త్రైమాసికం వరకు సంస్థ ఆదాయం సగటున 25 శాతం చొప్పున పెరిగింది. ఇదే సమయంలో కంపెనీ నిర్వహణ ఖర్చులపై నియంత్రణ సాధించడంతో నష్టాలు దాదాపు 70 శాతం తగ్గాయి. బెంగళూరులో ఉడాన్ ఇప్పటికే లాభదాయక స్థాయికి చేరుకుంది. మరోవైపు స్విగ్గీకి కూడా ఈ డీల్ వ్యూహాత్మకంగా ఉపయోగపడనుంది. లింక్‌తో ఉన్న బ్రాండ్లు, రిటైల్ భాగస్వాములకు ఉడాన్ పెద్ద మార్కెట్, మెరుగైన పంపిణీ వ్యవస్థను అందించనుంది. ఇటీవల ఉడాన్ 160 మిలియన్ డాలర్ల నిధుల సమీకరణ పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ కొనుగోలు సంస్థ విస్తరణకు మరింత ఊతమివ్వనుంది. రూ.500 కోట్ల లింక్ డీల్ రెండు సంస్థలకు ప్రయోజనం చేకూర్చడంతో పాటు, దేశంలో బీ2బీ రిటైల్ పంపిణీ మార్కెట్ వేగంగా విస్తరిస్తున్నదానికి సంకేతంగా నిలుస్తోంది.

## భోగాపురంలో ఘోరం

- చేతులు, మెడకు తాళ్లు కట్టి నడిరోడ్డుపై
- బైక్ బాకీ కోసం యువకుడి ఘోర అవమానం

ిజయనగరం జిల్లా భోగాపురంలో రూ.30 వేల బైక్ రిపేర్ బాకీ కోసం ఓ యువకుడిని రాత్రంతా నిర్బంధించి, చితకబాది, మెడకు చేతులకు తాళ్లు కట్టి నడిరోడ్డుపై ఈడ్చుకెళ్లిన ఘటన తీవ్ర కలకలం రేపింది. రామచంద్ర రాజుపేటకు చెందిన రాజేశ్ బైక్ ట్రయల్ రన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కారు ఢీకొట్టడంతో మరమ్మతుల ఖర్చును మెకానిక్ మహేశ్ సోదరుడు చెల్లించాడు. ఆ డబ్బు తిరిగి ఇవ్వడంలో ఆలస్యం కావడంతో మహేశ్ తన స్నేహితులతో కలిసి శనివారం రాత్రి రాజేశ్‌ను అడ్డుకుని మెకానిక్ షెడ్‌కు తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. రాత్రంతా అక్కడే ఉంచి దాడి చేసి డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చిన నిందితులు, ఆదివారం ఉదయం రాజేశ్ చొక్కా విప్పించి చేతులకు, మెడకు తాళ్లు బిగించి బైక్‌కు కట్టి వీధుల్లో ఈడ్చుకెళ్లారు. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ వెంటనే స్పందించారు. పోలీసులు ప్రధాన నిందితుడు మహేశ్‌తో పాటు ఐదుగురిని అరెస్ట్ చేశారు. హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు.





# బెంగాల్‌లో.. మాంసం మంటలు

- దుర్గా పూజలో మీట్‌కు గ్రీన్ సిగ్నల్
- బాబా మాటకు బీజేపీ చీఫ్ చెక్
- ధీరేంద్ర శాస్త్రి వ్యాఖ్యలతో రగడ

పశ్చిమ బెంగాల్‌లో దుర్గా పూజ సందర్భంగా మాంసాహారం, మద్యం దుకాణాలపై బాగేశ్వర్ ధామ్ పీఠాధిపతి ధీరేంద్ర శాస్త్రి చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. హౌరాలో జరిగిన ప్రవచనంలో దుర్గా విగ్రహాల సమీపంలో దుర్గా పూజ సమయంలో మాంసాహారం విక్రయాలను నిలిపివేయాలని, హిందువులు నవరాత్రి ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. దుర్గా పూజ సమయంలో మాంసాహారం తినేవారిని అపవిత్రులుగా అభివర్ణించినట్లు కూడా ఆయన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. మొబైల్ ఫోన్ లైట్లు వెలిగించి ఈ డిమాండ్‌కు మద్దతు తెలపాలని, ప్రభుత్వానికి విషయం చేరేలా చేయాలని శాస్త్రి కోరారు. బెంగాల్‌లో దుర్గా పూజ అనేది కేవలం మతపరమైన వేడుక మాత్రమే కాదని, స్థానిక సంస్కృతి, ఆహార అలవాట్లు, సామాజిక జీవనంతో ముడిపడిన సంప్రదాయమని పలువురు వ్యాఖ్యానించారు. దీంతో శాస్త్రి సూచనపై సోషల్ మీడియాలో పెద్ద చర్చ మొదలైంది. ముఖ్యంగా చేప, మాంసం బెంగాలీ ఆహార సంస్కృతిలో భాగమని పలువురు పేర్కొంటూ ఆయన వ్యాఖ్యలను వ్యతిరేకించారు.

### బెంగాల్ బీజేపీ అధ్యక్షుడి ఘాటు స్పందన

ఈ వివాదంలో ఆసక్తికరమైన మలుపు బెంగాల్ బీజేపీ నుంచే వచ్చింది. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య.. ధీరేంద్ర శాస్త్రి సూచనను స్పష్టంగా తిరస్కరించారు. "బెంగాలీలు ఏం తినాలి, ఏం తినకూడదో నిర్ణయించే హక్కు బాగేశ్వర్ బాబాకు లేదు" అని ఆయన తేల్చి చెప్పారు. శాస్త్రి మరో ప్రపంచానికి చెందిన వ్యక్తిలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించిన భట్టాచార్య.. బెంగాలీలు చేప, మాంసం తింటారని స్పష్టం చేశారు. స్వామి వివేకానంద కూడా బెంగాలీల చేప, మాంసాహారంపై అనుకూలంగా మాట్లాడిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. బాగేశ్వర్ బాబాపై గౌరవం ఉన్నప్పటికీ, ఆయన వ్యాఖ్యలను బెంగాలీలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఇదే సమయంలో తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ నేతలు కూడా శాస్త్రి వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. టీఎంసీ ఎంపీ సౌగత రాయ్.. బయట నుంచి ఎవరైనా వచ్చి బెంగాల్ ప్రజల జీవన విధానాన్ని నిర్ణయించాలనుకోవడం సరికాదన్నారు. దుర్గా పూజ కమిటీలు తమ సంప్రదాయాల ప్రకారమే పూజలు నిర్వహిస్తాయని చెప్పారు. బెంగాల్ కాంగ్రెస్ నేత సుమన్ రాయ్ చౌదరి కూడా దుర్గా పూజ సమయంలో బెంగాలీలు ఏం తినాలన్నది ఏ బీజేపీ బాబా నిర్ణయించలేరని స్పష్టం చేశారు. దీంతో ఒక ఆధ్యాత్మిక వ్యాఖ్య క్రమంగా బెంగాల్ సంస్కృతి, ఆహార స్వేచ్ఛ, రాజకీయ ఆధిపత్యం చుట్టూ సాగుతున్న పెద్ద రాజకీయ చర్చగా మారింది.

# టాటాలు చేసిన నేరమేంటి?

- కెన్యా ఎందుకు బహిష్కరించింది?
- మగాడి గనులపై రూటో కఠిన నిర్ణయం
- వందేళ్ల వ్యాపారాలకు ఒక్క దెబ్బతో షాక్

కెన్యాలో టాటా గ్రూప్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. టాటా కెమికల్స్ ఆధీనంలోని లేక్ మగాడి సోడా యాష్ కార్యకలాపాలను నిలిపివేయాలని కెన్యా ప్రభుత్వం ఆదేశించడంతో వివాదం ముదిరింది. కజియాడో కౌంటీలోని ఈ ప్లాంట్ 1911 నుంచి పనిచేస్తోంది. 2005లో టాటా కెమికల్స్ దీనిని సొంతం చేసుకుంది. ప్రపంచంలో ప్రముఖ సోడా యాష్ ఉత్పత్తిదారుల్లో ఒకటైన టాటాకు ఆఫ్రికాలో ఈ యూనిట్ కీలకమైనది. గ్లాస్, డిటర్జెంట్లు, ఇతర పారిశ్రామిక ఉత్పత్తుల తయారీలో సోడా యాష్ కీలక ముడిపదార్థం. ప్లాంట్ ఉత్పత్తిలో 90 శాతానికి పైగా ఎగుమతులకే వెళ్తుంది. సుమారు 537 మంది ఉద్యోగుల్లో 99.6 శాతం మంది కెన్యన్లే. అయినా స్థానికులకు తగిన ఉద్యోగాలు, ఆర్థిక ప్రయోజనాలు దక్కడం లేదని అధ్యక్షుడు విలియం రూటో తీవ్రంగా విమర్శించారు. సెప్టెంబర్ 3న కజియాడోలో జరిగిన సభలో టాటా కెమికల్స్‌ను "ప్యాక్ అప్ చేసి వెళ్లిపోవాలని" ఆదేశించినట్లు రూటో ప్రకటించారు. మగాడి సహజ వనరులపై కొత్త పెట్టుబడిదారులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు.







### నిబంధనల ఉల్లంఘనలే అసలు కారణమా?

ఈ వివాదం ఒక్కరోజులో మొదలైనది కాదు. జూలైలోనే కెన్యా మైనింగ్ శాఖ టాటా కెమికల్స్ మగాడి కార్యకలాపాలను నిలిపివేయాలని ఆదేశించింది. రాయల్టీ చెల్లింపులు, ఎగుమతి నివేదికలు, స్థానిక విలువ జోడింపు, పర్యావరణ నిబంధనలు, స్థానిక ఉపాధి, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఒప్పందం వంటి అంశాల్లో లోపాలున్నాయని ప్రభుత్వం ఆరోపించింది. కజియాడో కౌంటీతో భూమి పన్నుల వివాదం కూడా ఉన్నట్లు పేర్కొంది. టాటా కెమికల్స్ మాత్రం తాము అవసరమైన నిబంధనలన్నింటినీ పాటిస్తున్నామని స్పష్టం చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా కెన్యా హైకోర్టును ఆశ్రయించింది. తమ వివరణ ఇచ్చేందుకు, లోపాలను సరిదిద్దుకునేందుకు తగిన అవకాశం ఇవ్వకుండానే కార్యకలాపాలను నిలిపివేశారని కంపెనీ వాదించింది. ఆగస్టు 11న ప్రభుత్వం కోరిన సమాచారం, నివేదికలు, పత్రాలన్నింటినీ సమర్పించినట్లు టాటా కెమికల్స్ భారత స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలిపింది. ప్రస్తుతం కార్యకలాపాలు నిలిచిపోయాయి. కంపెనీ సమర్పించిన వివరాలను కెన్యా ప్రభుత్వం పరిశీలిస్తోంది. కోర్టు తీర్పు కూడా ఇంకా రావాల్సి ఉంది.

### టాటా వెనక్కి వెళ్తుందా?

అయితే ఈ వ్యవహారం ఇప్పుడు కేవలం నియంత్రణ నిబంధనల వివాదంగా మిగలలేదు. కెన్యా సహజ వనరులపై స్థానికులకు ఎక్కువ ప్రయోజనం దక్కాలన్న రాజకీయ డిమాండ్‌గా మారింది. మగాడి ప్రాంతంలో దాదాపు 40 వేల మంది ప్రజలకు నీరు, వైద్యం, విద్య, ఉపాధి, మౌలిక వసతుల విషయంలో టాటా కెమికల్స్ సహాయం చేస్తోందని కంపెనీ చెబుతోంది. స్థానిక జనాభాలో సుమారు 64 శాతం మంది కంపెనీ అందించే నీటిపై ఆధారపడుతున్నారని కూడా పేర్కొంది. మరోవైపు టాటా కార్యకలాపాలను మూసివేయడం వల్ల ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని కెన్యాలోని కొందరు రాజకీయ నాయకులు హెచ్చరిస్తున్నారు. అయినా రూటో వెనక్కి తగ్గడం లేదు. కొత్త ఒప్పందాన్ని ప్రకటించి, ముడి ఖనిజాన్ని బయటకు పంపకుండా కెన్యాలోనే ప్రాసెసింగ్, తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసే సంస్థలకు అవకాశం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. అంటే టాటాకు ఇది కేవలం ఒక ప్లాంట్‌ను కాపాడుకునే పోరాటం కాదు; ఆఫ్రికాలో భారత కంపెనీల పెట్టుబడులకు ఎదురవుతున్న కొత్త పరీక్ష. కెన్యాకు ఇది సహజ వనరులపై స్థానిక హక్కుల ప్రశ్న. కోర్టు తీర్పు, ప్రభుత్వ తదుపరి నిర్ణయమే మగాడిలో టాటా భవిష్యత్తును తేల్చనుంది.

# పశ్చిమ చిత్తూరుకు జలధారల భరోసా




ఉమ్మడి చిత్తూరు జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల దాహార్తికి శాశ్వత పరిష్కారం దిశగా రూ.2,370 కోట్ల భారీ తాగునీటి ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో జల్ జీవన్ మిషన్--అమరజీవి జలధారల కింద చేపట్టిన చిత్తూరు మల్టీ విలేజ్ స్కీమ్ ద్వారా 18 మండలాల్లోని 3,163 ఆవాసాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించనున్నారు. గండికోట, వెలిగల్లు జలాశయాలను నీటి వనరులుగా వినియోగిస్తూ దాదాపు 25 లక్షల మందికి శాశ్వత తాగునీటి భద్రత కల్పించడమే లక్ష్యం. గండికోట వద్ద ఇంటేక్ వెల్, రా వాటర్ సంపుల నిర్మాణం కొనసాగుతుండగా, గుర్రంకొం డలో 75 ఎంఎల్‌డీ, వెలిగల్లులో 26 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రాల పనులు పురోగతిలో ఉన్నాయి. ఏడు సంపులు, ఐదు ఓవర్‌హెడ్ ట్యాంకులు, 14 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా 167 పనులు వివిధ దశల్లో ఉన్నాయి.

ఇప్పటికే 130 కిలోమీటర్ల పైప్‌లైన్ పూర్తయింది. పనుల్లో నాణ్యతకు రాజీ లేకుండా నిర్ణీత గడువులో ప్రాజెక్టును పూర్తి చేయాలని పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు.

## లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలే




విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలి, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలి అని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ కార్యక్రమం కింద జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు 150 మంచాలు, బెడ్లు అందించగా, సిరిసిల్ల కేజీబీవీలో వాటిని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందుతున్న వసతులు, మెనూ ప్రకారం భోజనం, నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. పుట్టిన ప్రాంతం, ఆర్థిక పరిస్థితులు ప్రతిభకు అడ్డంకులు కావని స్పష్టం చేశారు. విద్యార్థులు ప్రణాళికతో చదివి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని, ఉద్యోగం లేదా స్వయం ఉపాధితో స్థిరపడటంతో పాటు సమాజానికి సేవ చేయాలనే భావన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతలో భాగంగా ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్ల వినియోగాన్ని తగ్గించాలని, పెద్దలను గౌరవిస్తూ విలువలతో ఎదగాలని సూచించారు. పాఠశాలల్లో వసతులు, భోజన నాణ్యత పరిశీలనకు టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

## కొత్త యూనిఫాంలతో విద్యార్థుల్లో ఉత్సాహం



రుద్రంగి మండలం మానాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయులు విద్యార్థులకు కొత్త యూనిఫాంలను అందజేయడంతో చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. కొత్త దుస్తులు ధరించిన విద్యార్థులతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ యూనిఫాం విద్యార్థుల్లో సమానత్వ భావనతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను పెంపొందిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి పరిశుభ్రత పాటిస్తూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువులో ముందంజలో ఉండాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యం, విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మానస, గౌతమి, వాణి, ప్రియాంక, మంజులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. కొత్త యూనిఫాంలు అందుకున్న చిన్నారులు ఉత్సాహంగా కనిపించడంతో కార్యక్రమం ఆహ్లాదకరంగా సాగింది.

## ధరలకు కళ్లెం.. సరఫరాకు పటిష్ట ప్రణాళిక!



ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నిత్యావసర వస్తువుల సరఫరా, ధరల నియంత్రణపై కేంద్ర అధికారులతో కీలక చర్చలు జరిపారు. నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సీసీఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్‌తో సమావేశమైన మంత్రి.. రాష్ట్రంలో నిత్యావసర సరుకులు నిరంతరంగా అందుబాటులో ఉండేలా, ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజలకు నాణ్యమైన సరుకులను సరసమైన ధరలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మనోహర్ స్పష్టం చేశారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వ సంస్థల సహకారాన్ని మరింత విస్తృతం చేసుకుని సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తామని తెలిపారు. అనంతరం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖరేతో మంత్రి భేటీ అయ్యారు. ఆహారం, పౌరసరఫరాలు, వినియోగదారుల సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాలపై ఇరువురు చర్చించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ కేంద్రం, రాష్ట్రం మధ్య మెరుగైన సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. మార్కెట్‌లో ధరల ఒత్తిడి పెరిగినప్పుడు వినియోగదారులపై భారం పడకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, అవసరమైన సరుకుల లభ్యతను నిర్ధారించడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు మంత్రి తెలిపారు.

## గువ్వలచెర్వు ఘాట్‌లో లారీ బీభత్సం



కడప శివారులోని గువ్వలచెర్వు ఘాట్ రోడ్డుపై మంగళవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సిమెంట్ లోడ్‌తో వెళ్తున్న లారీ అదుపుతప్పి ఘాట్ రోడ్డు ప్రహరీని ఢీకొని పక్కనే ఉన్న లోయలోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన వెంటనే లారీలో భారీగా మంటలు చెలరేగడంతో డ్రైవర్, క్లీనర్ మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. క్షణాల్లోనే మంటలు లారీని పూర్తిగా చుట్టుముట్టడంతో వారిని రక్షించే అవకాశం లేకుండా పోయింది. ప్రమాద తీవ్రతతో అటవీ ప్రాంతంలో మంటలు వేగంగా వ్యాపించి చుట్టుపక్కల ప్రాంతాలను కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. లోయలోకి దూసుకెళ్లిన లారీని గుర్తించి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ప్రమాదానికి కారణమా? లేక ఘాట్ రోడ్డుపై ఇతర పరిస్థితులు ప్రభావం చూపాయా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# కేబీఆర్ వన్‌వే.. ఫ్లైఓవర్లపై ప్రశ్నలు

**30 నిమిషాల ప్రయాణం..**

**5 నిమిషాలకే**



హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ చుట్టూ అమలు చేస్తున్న వన్‌వే ట్రాఫిక్ విధానం వాహనదారులకు ఊరట నిస్తోంది. గతంలో క్యాన్సర్ హాస్పిటల్ నుంచి రోడ్ నంబర్ 45కు చేరేందుకు సుమారు 30 నిమిషాలు పట్టగా.. ప్రస్తుతం అదే ప్రయాణం 5 నిమిషా ల్లో పూర్తవుతోందని వాహనదా రులు చెబుతున్నారు. తొలిరోజుల్లో మార్గాల మార్పుతో కొంత గందరగోళం కని పించినా ఇప్పుడు ట్రాఫిక్ ఫ్లో మెరు గుపడినట్లు తెలుస్తోంది.

సిగ్నళ్ల వద్ద ఎక్కువసేపు నిలిచే పరిస్థితి తగ్గడంతో ప్రయాణ సమయం ఆదా అవుతోం దని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గూగుల్ మ్యాప్స్‌లో కూడా ఈ మార్గాల్లో ట్రాఫిక్ ప్రవాహం స్పష్టంగా కనిపిస్తోందని నెటిజన్లు చెబుతున్నారు. కొంత దూరం అదనంగా ప్రయాణించాల్సి వచ్చినా సిగ్నళ్ల వద్ద గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి లేకపోవడమే ప్రధాన ప్రయోజనమని అభిప్రాయ పడుతున్నారు.

**వన్‌వేతో సరిపోతే ఫ్లైఓవర్లు ఎందుకు?**

హెచ్–సీఐటీఐ ప్రాజెక్టులో భాగంగా వేల కోట్ల వ్యయంతో ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రణాళికలు ఉన్న నేపథ్యంలో కేబీఆర్ వన్‌వే ఫలితాలు కొత్త చర్చకు దారితీ స్తున్నాయి. సింపుల్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్‌తోనే సమస్య కొంత వరకు పరిష్కారమైతే భారీ నిర్మా ణాలు, చెట్ల తొలగింపు అవస రమా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నా యి. కేబీఆర్ పార్క్ విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఐకియా అండర్‌పాస్, సైబర్ టవ ర్స్, నాలెడ్జ్ సిటీ కారిడార్లలో నూ వన్‌వే విధానాన్ని పరిశీలించాలని ఐటీ ఉద్యోగులు సూచిస్తున్నారు. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం కేవలం ఫ్లైఓవర్ల నిర్మాణం లోనే కాకుండా సమర్థవంతమైన రూట్ మేనేజ్ మెంట్‌లోనూ ఉందనే చర్చకు కేబీఆర్ వన్‌వే తెరలేపింది.

## రోడ్డుపై బోరు వేస్తే కేసే

ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించేలా ప్రభుత్వ స్థలాలు, రహదారులను అనుమతులు లేకుండా వినియో గిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని రుద్రంగి ఎస్ఐ మోతీరాం హెచ్చరించారు. రహదారులు ప్రజలందరి వినియోగానికి ఉద్దేశిం చినవని, వ్యక్తిగత అవసరాల కోసం వాటిని ఆక్రమించి పనులు చేపడితే ఉపేక్షించేది లేదన్నారు. ఈ క్రమంలో రుద్రంగి గ్రామం లో రోడ్డుపైనే అక్రమంగా బోరు వేస్తున్న ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన బోయిని రాజు ఈ నెల 6న రాత్రి 9 గంటల సమయం లో ఇంటి ముందు ఉన్న రహదారిపై ఎలాంటి అనుమతి లేకుండా బోరు వేస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు.

ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించే విధంగా పనులు జరుగుతున్నట్లు గుర్తించి రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రోడ్లను ఆక్రమించడం, అనుమతులు లేకుండా బోర్లు వేయడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలకు పాల్పడితే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలాలు, రహదారులను వ్యక్తిగత అవసరాలకు వినియోగించవద్దని ప్రజలకు సూచించారు.

# సంక్షోభంలో ఆర్మూర్ చేనేత





**ఆదుకోకుంటే కనుమరుగే!**

**మగ్గం మూగబోతే.. పరిశ్రమే ప్రమాదంలోకి**

**ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్**

**జాతీయ ప్రధాన కార్యదర్శి చోళ రాజేశ్వర్ ఆవేదన**

ఆర్మూర్ చేనేత రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోకపోతే చేనేత పరిశ్రమ పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆలిండియా వీవ ర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోళ రాజేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆర్మూర్ చేనేత సహకార ఉత్పత్తి, విక్రయ సంఘాన్ని సందర్శించిన ఆయన పాలకవర్గం, డైరెక్టర్లు, చేనేత కార్మికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకు న్నారు. ఒకప్పుడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆర్మూర్ పట్టు, చేనేత చీరల పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా మారిందని రాజేశ్వర్ అన్నారు. కార్మికులకు నిరంతరం పని లేకపోవడంతో యువత చేనేత వృత్తికి దూరమై వలస వెళ్తోందని, వయసు పైబడిన వారే మగ్గాలను నమ్ముకుని జీవిస్తున్నారని తెలిపారు. ఇళ్లు, పింఛన్, ఆరోగ్య బీమా, థ్రిఫ్ట్ ఫండ్, వర్క్‌షెడ్ వంటి సంక్షేమ పథకాలు సైతం సక్రమంగా అందడం లేదని పేర్కొన్నారు.

**ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి**

చేనేత కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు కీలక చర్యలు చేపట్టాలని చోళ రాజేశ్వర్ డిమాండ్ చేశారు. చేనేత వస్త్రాలకు కనీస మద్దతు ధర ప్రకటించాలి, ముడి సరుకుపై 50 శాతం సబ్సిడీ ఇవ్వాలి అని కోరారు. ఆర్మూర్ చేనేత సహకార సంఘానికి ఆర్థిక సహకారం అందిం చి ఆధునికీకరించాలని సూచించారు. కార్మికులకు పింఛన్, ఉచిత విద్యుత్, ఆరోగ్య బీమా అమలు చేయడంతో పాటు క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చెన్న రవికుమార్, కార్యద ర్శి కొంగి రాము, కోశాధికారి జి.రామచందర్, డైరెక్టర్లు వంగ ఆనందకృష్ణ, అవధూత అరుంధతి, రేగుల కవిత పాల్గొన్నారు.



చీరాల మాస్టారు సాల్మన్‌కు సీఎం చేతుల మీదుగా రాష్ట్రస్థాయి పురస్కారం

## అగస్త్యేశ్వరుని సన్నిధిలో ఆధ్యాత్మిక సందడి



దేశం, రాష్ట్రం సుభిక్షం ఉండాసని... సకాలంలో వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ ప్రొద్దుటూరులోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. సోమవారం వందలాది మంది భక్తులు పాలతో ఆలయ ప్రదక్షిణ చేసి స్వామివారికి పాలు సమర్పించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో సంపుటీకరణ పాశుపత క్షీరాభిషేకం, వరుణ హోమం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. నూతనంగా నిర్మించిన యాగశాలను నంద్యాల రాఘవరెడ్డి ప్రారంభించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో మార్మోగింది. సాయంత్రం మహిళలు నిర్వహించిన కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని భక్తులు ప్రార్థించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, ఈఓ కె.వి. రమణ, పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## విమర్శలు హుందాగా ఉండాలి



రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమే అయినా వ్యక్తిగత ఆరోపణలకు దిగడం సరికాదని మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి అన్నారు. ప్రొద్దుటూరు మార్కెట్‌యార్డులో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ఓట్ల రాజకీయంతో తనపై అనవసర ఆరోపణలు చేయొద్దని కోరారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని, తాను ఎప్పుడూ ఎవరినీ అగౌరవపరిచేలా మాట్లాడలేదని స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాల మేరకే పనిచేస్తున్నానని, అవసరమైన సందర్భాల్లో మాత్రమే ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. పార్టీ ఆదేశిస్తే మున్సిపల్ చైర్మన్ పదవికి పోటీ చేస్తానని, అయితే ఔత్సాహికులకు అవకాశం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. తనపై వచ్చిన ఆరోపణలు నిజమైతే చౌడేశ్వరి అమ్మవారి వద్ద ప్రమాణం చేయాలని సవాల్ చేశారు. గత గ్రామ ఘర్షణలు, హత్యలతో తమ కుటుంబానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. టీడీపీ నాయకుడు రాజువారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పాత విభేదాలు పక్కనపెట్టి ఇరు కుటుంబాలు ప్రస్తుతం సామరస్యంగా ఉంటున్నాయని, గ్రామాభివృద్ధికి సహకరిస్తున్నాయని తెలిపారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు.

## పింఛన్ అర్హులారా..
## వెంటనే అప్లై చేయండి

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్‌కు అర్హత ఉన్న వారు సెప్టెంబర్ 16లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ సూచించారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఎన్టీఆర్ భరోసా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా కొత్త దరఖాస్తులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. 60 ఏళ్లు దాటిన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, డప్పు కళాకారులు, చర్మకారులు, గీత కార్మికులు, మత్స్యకారులు, ట్రాన్స్‌జెండర్లు తదితర అర్హులు సంబంధిత ధ్రువపత్రాలతో వార్డు సచివాలయాలను సంప్రదించాలని కోరారు. గడువు ముగిసేలోగా అర్హులంతా దరఖాస్తు చేసుకునేలా సచివాలయ సిబ్బంది విస్తృత అవగాహన కల్పించాలని కమిషనర్ ఆదేశించారు.

## పేకాట అడ్డాపై పోలీసుల మెరుపుదాడి

ప్రొద్దుటూరు గిడ్డంగి వీధిలో రహస్యంగా సాగుతున్న పేకాట స్థావరంపై వన్‌టౌన్ పోలీసులు దాడి చేసి తొమ్మిది మంది జూదరులను అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు ఓ నివాసంలో పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.96 వేల నగదు, 8 సెల్ ఫోన్లు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నారు. పేకాట స్థావరంగా మారిన నివా సంపై ఆకస్మికంగా పోలీసులు దాడి చేయడంతో అక్కడున్న వారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. పట్టణంలో రహస్యంగా నిర్వహిస్తున్న జూద కేంద్రాలపై నిఘా కొనసా గిస్తున్నామని వెల్లడించారు. పేకాటతో పాటు ఇతర అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. జూదం నిర్వహించే వారిపైనా పాల్గొనే వారిపైనా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలు అనుమా నాస్పద కార్యకలాపాలు గుర్తిస్తే సమాచారం అందించాలని సూచించారు.



# చిన్న సినిమా.. పెద్ద సంచలనం!

బాలీవుడ్ బాక్సాఫీస్ లెక్కల్లో భారీ బడ్జెట్, స్టార్ హీరో, అట్టహాసమైన ప్రమోషన్ ఉంటేనే సినిమా నిలబడుతుందనే భావనకు 'హనుమాన్ అంశ్' గట్టి సమాధానం చెప్పింది. ఆగస్టు 7న థియేటర్లలోకి వచ్చిన ఈ భక్తి ప్రధానమైన బయోగ్రాఫికల్ డ్రామా.. మొదట్లో పెద్దగా ఎవరూ పట్టించుకోని సినిమాగా కనిపించింది. దేశవ్యాప్తంగా ప్రారంభంలో దాదాపు 300–350 స్క్రీన్ల పరిధిలో మాత్రమే ప్రదర్శనలు లభించాయి. తర్వాత పెద్ద సినిమాల పోటీ పెరగడంతో స్క్రీన్లు, షోలు భారీగా తగ్గిపోయాయి. దర్శకుడు డాక్టర్ విశాల్ చతుర్వేది స్వయంగా చెప్పిన వివరాల ప్రకారం ఒక దశలో షోల సంఖ్య 250 నుంచి కేవలం 25కు పడిపోయింది. ప్రముఖ మల్టీప్లెక్సులు కూడా సినిమాను ప్రైమ్ షోలలో ప్రదర్శించేందుకు తొలుత ఆసక్తి చూపలేదు. రూ.2 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన సినిమా ఇలాంటి పరిస్థితుల్లో నిలబడటం కష్టమే అనిపించింది. కానీ అక్కడి నుంచే అసలు కథ మొదలైంది. ప్రేక్షకులు సినిమా చూసి బయటకు వచ్చి మరొకరికి చెప్పడం మొదలుపెట్టారు. థియేటర్లలో స్పందన పెరిగింది. నిర్మాత,



దర్శకుడు ప్రేక్షకుల దగ్గరకు స్వయంగా వెళ్లారు. ఒక ప్రాంతంలో వచ్చిన స్పందన మరో ప్రాంతంలోని థియేటర్ యాజమాన్యాన్ని ప్రభావితం చేసింది. అలా షోలు పెరిగాయి. స్క్రీన్లు పెరిగాయి. సినిమా పరిధి విస్తరించింది. చివరకు దేశీయ బాక్సాఫీస్ వద్ద రూ.120 కోట్ల మార్క్ దాటి, రూ.122 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు నివేదికలు వెల్లడించాయి. ఒక చిన్న సినిమా ఈ స్థాయికి చేరడం ఇప్పుడు పరిశ్రమలోనే ఆసక్తికరమైన చర్చగా మారింది.

### ప్రేక్షకులే అసలైన ప్రమోటర్లు

'హనుమాన్ అంశ్' కథలో మరో కీలక మలుపు ప్రేక్షకులే సినిమాకు ప్రచారకర్తలుగా మారడం. భారీ ప్రకటనలు, స్టార్ ఇంటర్వ్యూలు, కోట్ల రూపాయల ప్రమోషన్ క్యాంపెయిన్ల కంటే ప్రేక్షకుల వ్యక్తిగత అనుభవాలు సినిమాను ముందుకు నడిపించాయి. షోలు తగ్గిపోయిన సమయంలో దర్శకుడు విశాల్ చతుర్వేది తీవ్ర నిరాశకు గురయ్యారు. అప్పుడే సోషల్ మీడియాలో కనిపించిన ఒక ఆధ్యాత్మిక సందేశం తనలో కొత్త నమ్మకాన్ని కలిగించిందని ఆయన చెప్పారు. దాని తర్వాత టీమ్‌తో కలిసి నేరుగా థియేటర్లకు వెళ్లాలని నిర్ణయించారు. సూరత్‌లో మొదట ఒకే షో నడుస్తున్న సమయంలో దర్శకుడు, హీరో శోభినవ్ సత్యా అక్కడికి చేరుకున్నారు. ప్రేక్షకులు వారిని చూసి హత్తుకోవడం, భావోద్వేగానికి గురికావడం చూసి థియేటర్ యాజమాన్యం కూడా ఆశ్చర్యపోయింది. ఆ తర్వాత షోలు పెరిగాయి. టీమ్ సూరత్ నుంచి వడోదర, అలీగఢ్ వంటి ప్రాంతాలకు వెళ్లింది. అలీగఢ్‌లో అదనంగా వేసిన తొలి షో కేవలం 15 నిమిషాల్లోనే హౌస్‌ఫుల్ కావడం సినిమాకు వచ్చిన మార్పుకు నిదర్శనంగా నిలిచింది. దర్శకుడు, నటీనటులు థియేటర్లతో పాటు దేవాలయాలను సందర్శిస్తూ ప్రేక్షకులను కలుసుకున్నారు. సినిమా ఎలా ఉందో ప్రేక్షకుల నుంచి నేరుగా తెలుసుకున్నారు. ఈ విధానం సాధారణ ప్రమోషన్‌కు భిన్నంగా మారింది. ఒక ప్రేక్షకుడు మరో ప్రేక్షకుడికి సినిమా గురించి చెప్పాడు. కుటుంబ సభ్యులు కలిసి థియేటర్‌కు వెళ్లారు. భక్తి కారణంగా వచ్చిన ప్రేక్షకులు తమ అనుభవాలను పంచుకున్నారు. సోషల్ మీడియాలో చర్చ పెరిగింది. అలా మొదట థియేటర్లు సినిమాను నడిపిస్తాయని భావించిన చోట.. చివరకు ప్రేక్షకులే థియేటర్లను సినిమాను కొనసాగించేలా చేశారు. ఇది 'హనుమాన్ అంశ్' విజయానికి అత్యంత ముఖ్యమైన మలుపుగా చెప్పవచ్చు.







- **'హనుమాన్ అంశ్'ను నడిపించిన భక్తి**
- **ఎక్కడ మొదలై.. ఎక్కడికి చేరింది?**

**• సినిమా కాదు.. ఒక అనుభూతి**

'హనుమాన్ అంశ్' విజయానికి మొదటి కారణం కథలోని ఆధ్యాత్మిక అంశం. ఈ సినిమా నీమ్ కరోలి బాబా జీవితాన్ని ఆధారంగా చేసుకున్న బయోగ్రాఫికల్ డివోషనల్ డ్రామా. దర్శకుడు విశాల్ చతుర్వేది రచించిన Divine De tour: That Changed My Life పుస్తకం ఆధారంగా కథను రూపొందించారు. సాధారణ కమర్షియల్ సినిమాల మాదిరిగా ప్రేమ, యాక్షన్, భారీ విజువల్స్, స్టార్ ఇమేజ్ చుట్టూ కథను నిర్మించలేదు. ఒక ఆధ్యాత్మిక వ్యక్తి జీవితం, ఆయనను కలిసిన వ్యక్తుల అనుభవాలు, విశ్వాసం, జీవితంలో మార్పు వంటి అంశాలను సింపుల్‌గా చూపించే ప్రయత్నం చేశారు. ఇక్కడే సినిమాకు ప్రత్యేకత వచ్చింది. ప్రేక్షకుడు థియేటర్‌లో కేవలం కథను చూడటం కాదు.. తన వ్యక్తిగత జీవితానికి దాన్ని అనుసంధానం చేసుకునే అవకాశం పొందాడు. కష్టాల్లో ఉన్నప్పుడు ఎవరో ఒక శక్తిపై నమ్మకం పెట్టుకోవడం, జీవితంలో సమాధానం కనిపించని సమయంలో ఆధ్యాత్మికత వైపు చూడటం, గురువు లేదా దైవంపై విశ్వాసం పెంచుకోవడం వంటి భావాలు ఏ ఒక్క వర్గానికో పరిమితం కావు. అందుకే సినిమా భక్తి కథ అయినా.. దాని భావోద్వేగం విస్తృత ప్రేక్షకులకు చేరింది. సినిమా ఇచ్చిన సందేశం క్లిష్టంగా లేదు.. విశ్వాసం ఉంటే జీవితాన్ని మరో కోణంలో చూడవచ్చన్న సింపుల్ భావన ప్రేక్షకుడిని ఆకట్టుకుంది. ఇదే నేటి వేగవంతమైన జీవితంలో సినిమాకు సంబంధాన్ని పెంచింది. రోజంతా ఒత్తిడి, పోటీ, కెరీర్ ఆందోళన, సంబంధాల్లో సమస్యలు, భవిష్యత్తుపై భయం మధ్య మనిషికి ఒక ప్రశాంతమైన అనుభూతి కావాలి. ఆ ఖాళీని ఈ సినిమా తనదైన రీతిలో నింపింది.

**జెన్ జీని టార్గెట్ చేసిన యువ నిర్మాత**

ఈ సినిమా విజయంలో అత్యంత ఆసక్తికరమైన అంశం నిర్మాత అనుప్రియా నగర్ వయసు. కేవలం 21 ఏళ్ల వయసులో ఆమె తన పొదుపు మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టి ఈ సినిమాను నిర్మించారు. సినిమా నిర్మాణంలో ఆమెకు గత అనుభవం లేదు. బ్రిటన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగాల ద్వారా సంపాదించిన డబ్బును దాచుకుని, తనకు లభించిన అవకాశాన్ని ఈ ప్రాజెక్ట్‌లో పెట్టారు. ఆమెకు ప్రధాన లక్ష్యం భారీ లాభాలు సంపాదించడం కంటే నీమ్ కరోలి బాబా కథలను యువతకు పరిచయం చేయడం. ముఖ్యంగా జెన్ జీ ఈ కథలను తెలుసుకోవాలని ఆమె భావించారు. తాను కూడా నీమ్ కరోలి బాబా గురించి ఒక విదేశీయుడి ద్వారా తెలుసుకున్నానని, తన దేశంలోని ఆధ్యాత్మిక వారసత్వాన్ని విదేశీయుల ద్వారా తెలుసుకోవాల్సి రావడం తనను ఆలోచింపజేసిందని ఆమె చెప్పారు. ఈ ఆలోచనలోనే సినిమా విజయంలోని మరో రహస్యం ఉంది. పాత తరానికి తెలిసిన ఆధ్యాత్మిక వ్యక్తుల కథలను కొత్త తరానికి కొత్త రూపంలో చెప్పే ప్రయత్నం జరిగింది. యువతను లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ సినిమా కేవలం యువ ప్రేక్షకులకే పరిమితం కాలేదు. తల్లిదండ్రులు, వృద్ధులు, కుటుంబాలతో వచ్చే ప్రేక్షకులు కూడా సినిమాను స్వీకరించారు. నిర్మాత చెప్పిన మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. సినిమా మొదట రూ.2 కోట్ల బడ్జెట్‌తోనే చేయాలని భావించారు. ఒకవేళ రూ.10 కోట్ల భారీ బడ్జెట్ పెట్టి అదే కథను రూపొందించి ఉంటే ఈ సినిమా ఇంత సహజంగా వచ్చేది కాదని ఆమె అభిప్రాయపడ్డారు. తక్కువ బడ్జెట్ వల్ల వచ్చిన సహజత్వం, రా ఫీల్, కథకు దగ్గరగా ఉండే వాతావరణాన్ని సీక్వెల్‌లోనూ కొనసాగిస్తామని ఆమె ప్రకటించారు. అంటే విజయానికి కారణమైన అసలైన ఫార్ములాను మార్చకుండా ముందుకు వెళ్లాలన్న ఆలోచన కనిపిస్తోంది.

**• నేటి కాలానికి ఎందుకు కనెక్ట్ అయింది?**

ఈ సినిమాకు నేటి కాలంతో సంబంధం ఎక్కడ ఉందన్న ప్రశ్నకు సమాధానం మనిషి జీవితంలోనే ఉంది. టెక్నాలజీ ఎంత పెరిగినా మనిషి ఎదుర్కొనే భయం, ఒంటరితనం, ఆందోళన, జీవితానికి అర్థం ఏమిటన్న ప్రశ్న మాత్రం అలాగే ఉంది. ఈ సినిమా ఆ ప్రశ్నలకు భారీ సిద్ధాంతాలు చెప్పకుండా.. విశ్వాసం, మానవత్వం, ఆధ్యాత్మిక అనుభూతి ద్వారా సమాధానం వెతుకుతుంది. అందుకే భక్తి సినిమాలను సాధారణంగా చూడని ప్రేక్షకులు కూడా ఈ సినిమాపై ఆసక్తి చూపారు. మరో ముఖ్యమైన కారణం కుటుంబ ప్రేక్షకులకు అనుకూలంగా ఉండే ట్రీట్‌మెంట్. థియేటర్‌లో తల్లిదండ్రులతో కలిసి చూడగలిగే సినిమా కావడం కూడా బలంగా పనిచేసింది. నటుడు వరుణ్ ధావన్ తన తల్లితో కలిసి సినిమా చూసి ప్రేక్షకులను థియేటర్‌కు వెళ్లాలని కోరడం కూడా సినిమాకు అదనపు ప్రచారం తెచ్చింది. దర్శకుడు ఆదిత్య ధర్ కూడా సినిమాకు మద్దతు తెలిపారు. అయితే ఈ విజయానికి సెలబ్రిటీ ప్రశంసలే ప్రధాన కారణమని చెప్పలేం. అవి సినిమా ఇప్పటికే ప్రేక్షకుల్లో పుంజుకున్న తర్వాత వచ్చిన అదనపు బలం మాత్రమే. అసలు బలం ప్రేక్షకుల మౌత్ టాక్. ఒకవైపు పెద్ద సినిమాలు భారీ స్క్రీన్లు ఆక్రమించిన సమయంలో 'హనుమాన్ అంశ్'కు అవకాశాలు తగ్గాయి. మరోవైపు అదే పరిస్థితి సినిమాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. "ఎవరూ పట్టించుకోని సినిమా.. ఇంతలా ఎలా ఆడుతోంది?" అన్న ఆసక్తి కూడా కొత్త ప్రేక్షకులను థియేటర్లకు తీసుకొచ్చింది. చిన్న సినిమాపై ఏర్పడిన ఈ క్యూరియాసిటీ కూడా బాక్సాఫీస్ వృద్ధికి దోహదపడింది.

**• చిన్న బడ్జెట్‌కు భారీ పాఠం**

'హనుమాన్ అంశ్' విజయం ఒక్క సినిమా విజయంగా కాకుండా ప్రేక్షకుల అభిరుచిపై బాలీవుడ్‌కు వచ్చిన హెచ్చరికగా కూడా చూడొచ్చు. స్టార్ పవర్ లేకపోతే సినిమా ఆడదనే అంచనా ఎప్పుడూ నిజం కాదని ఈ చిత్రం మరోసారి నిరూపించింది. పెద్ద నిర్మాణ సంస్థల అండ లేకపోయినా, భారీ ప్రమోషన్ లేకపోయినా, కథపై నమ్మకం ఉంటే ప్రేక్షకులు సినిమాను తమ భుజాలపై మోసుకెళ్లగలరని చూపించింది. దర్శకుడు విశాల్ చతుర్వేది కూడా సినిమా కష్టాల్లో ఉన్నప్పుడు పరిశ్రమ నుంచి ఆశించినంత సహాయం రాలేదని, సినిమా విజయం సాధించిన తర్వాత మాత్రం అభినందనలు వచ్చాయని వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యల్లో బాలీవుడ్ వ్యవస్థపై ఆయన అసంతృప్తి కనిపించింది. అయితే పరిశ్రమ సహాయం లేకపోవడమే సినిమా విజయానికి కారణం కాదు. ప్రేక్షకుడిని గౌరవిస్తూ తీసిన కంటెంట్, నిజాయితీగా చెప్పిన కథ, తక్కువ బడ్జెట్ వల్ల వచ్చిన సహజత్వం, ఆధ్యాత్మిక అంశం, కుటుంబ ప్రేక్షకుల స్పందన, మౌత్ టాక్, టీమ్ నేరుగా ప్రేక్షకుల మధ్యకు వెళ్లడం ఈ అన్ని అంశాలు కలిసి 'హనుమాన్ అంశ్'ను స్లీపర్ హిట్‌గా మార్చాయి. ఇప్పుడు సీక్వెల్ ప్రకటించడంతో అసలు పరీక్ష మొదలైంది. మొదటి భాగం ఇచ్చిన సహజత్వాన్ని కోల్పోకుండా రెండో భాగాన్ని ఎలా తీస్తారన్నదే కీలకం. ఎందుకంటే ప్రేక్షకులు ఈ సినిమాను కేవలం వినోదం కోసం మాత్రమే స్వీకరించలేదు. తమ నమ్మకాలకు, భావోద్వేగాలకు దగ్గరైన అనుభూతిగా స్వీకరించారు. అందుకే రూ.2 కోట్ల సినిమా రూ.120 కోట్లకు పైగా ప్రయాణించడం కేవలం బాక్సాఫీస్ లెక్క కాదు.. సరైన కథ సరైన ప్రేక్షకుడి హృదయాన్ని తాకితే స్టార్ లేకపోయినా, భారీ బడ్జెట్ లేకపోయినా సినిమా ఎంత దూరం వెళ్లగలదో చెప్పిన బలమైన ఉదాహరణ.





---

# ఎయిర్‌పోర్టులో యూట్యూబర్ నందన అరెస్ట్

## లుక్‌అవుట్ నోటీసుతో పోలీసులు అదుపులోకి



హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రముఖ యూకేకు చెందిన తెలుగు యూట్యూబర్ రామ నందనను ఆర్జీఐఏ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లాలో నమోదైన చీటింగ్ కేసుకు సంబంధించి జారీ చేసిన లుక్‌అవుట్ నోటీసు ఆధారంగా ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. 'నందూస్ వరల్డ్' పేరుతో యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్న నందనపై ఆమె భర్త జగర్లమూడి మధుకర్, ఆయన తండ్రి మోహన్‌రావుతో కలిసి మోసానికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి. లండన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని, యూకే వీసా పొడిగింపు, ఉద్యోగ సహాయం, సర్టిఫికెట్ ఆఫ్ స్పాన్సర్‌షిప్ ఇప్పిస్తామని చెప్పి పలువురి నుంచి భారీగా డబ్బులు వసూలు చేశారన్నది కేసులో ప్రధాన ఆరోపణ. నందనను విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు తదుపరి విచారణ కోసం ఆమెను ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు అప్పగించేందుకు చర్యలు చేపట్టారు. కేసులో మధుకర్‌ను ఏ1గా,



రామ నందనను ఏ2గా, మోహన్‌రావును ఏ3గా పోలీసులు పేర్కొన్నారు.

**రూ.15 లక్షల లావాదేవీలపై ఫిర్యాదు**

ఈ కేసు యూకేలో నివసిస్తున్న మామిళ్లపల్లి శివక్రాంతి కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. డెస్టినీ కన్సల్టెన్సీకి సంబంధించిన బ్యాంకు ఖాతాలకు విడతలుగా మొత్తం రూ.15 లక్షలు బదిలీ చేసినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. యూకే వీసా పొడిగింపు, ఉద్యోగం, CoS ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. అయితే హామీ ఇచ్చిన సేవలు అందలేదని, తనకు అందించిన CoS పత్రం తర్వాత నకిలీదని తేలిందని ఫిర్యాదుదారు ఆరోపించారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని పలుమార్లు కోరినప్పటికీ కేవలం రూ.2 లక్షలు మాత్రమే తిరిగి చెల్లించారని పేర్కొన్నారు. దీంతో ఇబ్రహీంపట్నం పోలీసులు చీటింగ్, మోసం తదితర ఆరోపణలపై కేసు నమోదు చేశారు. మరోవైపు నందన తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. గతంలో విడుదల చేసిన ఓ వీడియోలో తనపై జరుగుతున్న ప్రచారాన్ని కొట్టిపారేస్తూ.. వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో తమ పేర్లను దుర్వినియోగం చేసి లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. అనంతరం సోషల్ మీడియాలో పోస్టులు చేయడం కూడా నిలిపివేశారు. ఇదిలా ఉండగా నందన సినీ రంగంలోకి కూడా అడుగుపెట్టారు. జనవరిలో విడుదలైన మెగాస్టార్ చిరంజీవి చిత్రం 'మన శంకర వర ప్రసాద్ గారు'లో నయనతారతో కలిసి ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించారు. ప్రస్తుతం చీటింగ్ కేసు దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకోవడం తెలుగు సోషల్ మీడియా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలి రోజే రాజకీయ వేడి తారస్థాయికి చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా సమస్యలపై నిలదీయాల్సిన ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్.. ఆ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకోలేకపోయిందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. 22ఏ నిషేధిత భూముల సమస్య, రైతులకు సాగునీరు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ప్రభుత్వ హామీల అమలు, బీసీ మహిళా మంత్రి తొలగింపు వంటి అంశాలతో ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం బీఆర్ఎస్‌కు ముందే ఉంది. వాస్తవానికి ఇవే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి పెంచే అవకాశం ఉండేది. కానీ సమావేశాల ప్రారంభానికి ముందు బ్లాక్ టీషర్ట్‌లతో అసెంబ్లీకి రావడం, గేటు వద్ద పోలీసులతో వాగ్వాదం, నేతల అరెస్టులు, ఆ తర్వాత ఎమ్మెల్సీ తాత మధు స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలు మొత్తం చర్చను మరో దిశకు మళ్లించాయి. సెప్టెంబర్ 7న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను నల్ల టీషర్ట్‌ల కారణంగా పోలీసులు అడ్డుకున్నారు. టీషర్ట్‌లపై కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై విమర్శలు ఉన్నాయి. కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని తెలంగాణ భవన్‌కు తరలించారు. ఈ పరిణామాలతో అసెంబ్లీ లోపల జరగాల్సిన అసలు రాజకీయ చర్చకు ముందే బయట రచ్చ ప్రధాన అంశంగా మారింది.



# బీఆర్ఎస్ సెల్ఫ్ గోల్..
# రేవంత్‌కు బిగ్ రిలీఫ్

## సభలో ఇరకాటం.. బయట రచ్చ రచ్చ









**• బ్లాక్ టీషర్ట్‌లతో బిగ్ షో**

బీఆర్ఎస్ వ్యూహంలో మొదటి అంకం నిరసన రాజకీయమే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేరలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు నల్ల దుస్తులు ధరించారు. "వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ వైఫల్యం" అనే సందేశాన్ని అసెంబ్లీ వేదికగా బలంగా వినిపించాలన్నది ఆ పార్టీ ఉద్దేశం. గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించిన తర్వాత కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని, వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిందని, వెయ్యి రోజులు గడిచినా హామీలు నెరవేరలేదని ఆరోపించారు. అయితే అసెంబ్లీ గేటు వద్ద చోటుచేసుకున్న పరిణామాలు ఆ రాజకీయ సందేశాన్ని వెనక్కి నెట్టాయి. బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ ప్రాంగణంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి తదితర నేతలను అదుపులోకి తీసుకున్నారు. కొందరికి స్వల్ప గాయాలయ్యాయని బీఆర్ఎస్ ఆరోపించింది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు జుట్టు పట్టుకుని లాగారని బీఆర్ఎస్ ఆరోపించగా, సునీతా లక్ష్మారెడ్డి కూడా పోలీసుల తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పోలీసులు మాత్రం నిరసనను అదుపులోకి తీసుకునే క్రమంలో చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలపై రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగాయి. ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చ మొదలు పెట్టాలనుకున్న బీఆర్ఎస్.. పోలీస్ బీఆర్ఎస్ ఘర్షణ చర్చలో చిక్కుకుంది.

**• తెలిసే చేశారా.. బీఆర్ఎస్ నిరసన?**

అసెంబ్లీ ప్రాంగణంలో నినాదాలు, వివాదాస్పద కొటేషన్లు ఉన్న టీషర్ట్‌లకు అనుమతి ఉండదన్న నిబంధన కొత్తది కాదనే వాదన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతంలో కూడా స్పీకర్లు సభ గౌరవం, నియమావళిని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి దుస్తులు లేదా నిరసన సందేశాలతో కూడిన వస్తువులను అసెంబ్లీలోకి అనుమతించలేదని అధికారపక్షం గుర్తుచేస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలోనూ ప్రతిపక్ష సభ్యులు ప్లేకార్డులు, నినాదాలతో సభలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన సందర్భాల్లో అనుమతులు నిరాకరించిన ఉదాహరణలు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అసెంబ్లీ అనేది నిరసన ప్రదర్శించే వేదిక కాదని, సభలో ఏ వస్తువు తీసుకురావాలి, ఎలాంటి ప్రవర్తన ఉండాలి అన్నదానిపై స్పీకర్‌కు స్పష్టమైన అధికారాలు ఉంటాయని వారు పేర్కొంటున్నారు. అలాంటి నిబంధనలు గతంలో తమ ప్రభుత్వ హయాంలోనూ అమలయ్యాయని తెలిసిన బీఆర్ఎస్.. ఇప్పుడు నల్ల టీషర్ట్‌లపై ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు ముద్రించి సభకు రావడం వెనుక అసలు వ్యూహమేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిబంధన తెలిసినా ఉల్లంఘించారా? ముందే ఘర్షణకు సిద్ధమయ్యారా? లేక పోలీసుల అడ్డుకోవడాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకోవాలనుకున్నారా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.

**• 22ఏ అంశం చేతిలో ఉన్నా**

ఇదే సమయంలో మరో ప్రతిపక్ష పార్టీ బీజేపీ అసెంబ్లీలో పూర్తిగా భిన్నమైన వ్యూహంతో ముందుకు వెళ్లింది. రాష్ట్రంలో వేలాది మంది భూయజమానులను ఇబ్బందులకు గురిచేస్తున్న 22ఏ నిషేధిత ఆస్తుల జాబితా అంశంపై న్యాయ విచారణ కోరుతూ బీజేపీ ఎమ్మెల్యేలు సభలో ఆందోళనకు దిగారు. ప్రైవేటు భూములను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం, బ్యాంకు రుణాలు పొందలేకపోవడం, కుటుంబ అవసరాలకు భూమిని వినియోగించుకోలేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ అంశంపై ఇప్పటికే బీఆర్ఎస్ కూడా సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తితో విచారణ, శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసింది. హరీశ్‌రావు ప్రభుత్వం, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బాధ్యులుగా పేర్కొంటూ విచారణ కోరారు. అయితే అసెంబ్లీ తొలి రోజున ఈ అంశాన్ని బీఆర్ఎస్ ప్రధాన రాజకీయ ఆయుధంగా మార్చుకునే పరిస్థితి ఏర్పడకముందే సభలో మరో వివాదం తెరపైకి వచ్చింది. బీజేపీ ఎమ్మెల్యేలు ప్లకార్డులతో స్పీకర్ వెల్‌లోకి వెళ్లి సిట్టింగ్ జడ్జితో విచారణకు పట్టుబట్టారు. శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు మాత్రం 22ఏ అంశంపై స్వల్పకాలిక చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. బీఏసీలో అన్ని అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయినా బీజేపీ సభ్యులు వెనక్కి తగ్గలేదు. దీంతో ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభమైన కొద్దిసేపటికే సభలో గందరగోళం నెలకొంది. చివరకు స్పీకర్ సభను 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. అంటే బీఆర్ఎస్ ఎత్తుకున్న నిరసన కంటే బీజేపీ లేవనెత్తిన 22ఏ భూవివాదమే అసెంబ్లీ లోపల ప్రజా సమస్యకు దగ్గరగా కనిపించింది.

**• తాత మధు వ్యాఖ్యలతో మలుపు**

అసెంబ్లీ గేటు వద్ద జరిగిన గందరగోళంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు రావడం పరిణామాలను మరింత తీవ్రం చేసింది. ఈ వ్యాఖ్యలపై అధికార కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఒక ప్రతిపక్షం ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన సమయంలో రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిపై వ్యక్తిగత వ్యాఖ్యల వివాదం తెరపైకి రావడం బీఆర్ఎస్‌కే రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది. తాత మధు మాత్రం తాను స్పీకర్‌ను, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని అవమానించలేదని స్పష్టం చేశారు. అయినా వివాదం ఆగలేదు. మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్పీకర్ ఛాంబర్‌కు వెళ్లి గడ్డం ప్రసాద్‌కు సంఘీభావం తెలిపారు. స్పీకర్ పదవి గౌరవం, శాసన వ్యవస్థ ప్రతిష్ఠ కాపాడాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. మంత్రి సీతక్క కూడా తీవ్రంగా స్పందించి తాత మధుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరా తీసినట్లు వార్తలు వచ్చాయి. అంతేకాదు, తాత మధుపై చర్యలకు మండలి చైర్మన్ స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం వెలువడింది. ఇక్కడే బీఆర్ఎస్‌కు అసలు రాజకీయ చిక్కు మొదలైంది. ప్రజా సమస్యలతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాల్సిన పార్టీ.. ఒక ఎమ్మెల్సీ వ్యాఖ్యలకు సమాధానం చెప్పాల్సిన స్థితిలోకి వెళ్లింది. దీనికితోడు స్పీకర్ గడ్డం ప్రసాద్ సభలో భావోద్వేగానికి గురికావడం కాంగ్రెస్‌కు మరింత నైతిక, రాజకీయ బలం ఇచ్చింది.

**• స్పీకర్ కంటతడి..**
**కాంగ్రెస్‌కు సానుభూతి**

తాత మధు వ్యాఖ్యలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ తీవ్రంగా మనస్తాపం చెందారు. సభలో మంత్రి సీతక్క కన్నీళ్లు పెట్టుకోవడం చూసి తాను కూడా భావోద్వేగానికి గురయ్యానని స్పీకర్ చెప్పారు. వ్యాఖ్యలు తనను బాధించాయని తెలిపారు. ఈ పరిణామం కాంగ్రెస్‌కు అనూహ్యమైన రాజకీయ మలుపుగా మారింది. సాధారణంగా ప్రతిపక్షం ప్రభుత్వం మీద దాడి చేస్తే అధికార పార్టీ రక్షణాత్మక స్థితిలోకి వెళ్లాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ పరిస్థితి తారుమారైంది. స్పీకర్ గౌరవం, దళిత ప్రతినిధిపై అనుచిత వ్యాఖ్యలు, రాజ్యాంగ పదవి ప్రతిష్ఠ వంటి అంశాలను కాంగ్రెస్ తన రాజకీయ వాదనగా మార్చుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఈ అంశంపై అసెంబ్లీలో తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌పై దుర్భాషలాడటం సరికాదని స్పష్టం చేశారు. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం సంయమనం పాటిస్తుందని, కానీ రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను తేలిగ్గా తీసుకోలేమనే సంకేతం ఇచ్చారు. మరోవైపు కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు స్పీకర్ ఛాంబర్‌కు వెళ్లి సంఘీభావం తెలపడం కూడా రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో అసెంబ్లీ చర్చలో రైతు సమస్యలు, భూముల సమస్యలు, ప్రభుత్వ హామీలు వెనక్కి వెళ్లి స్పీకర్ అవమానం ప్రధాన చర్చగా మారింది. బీఆర్ఎస్ తన నిరసనకు ప్రచారం తెచ్చుకోవాలనుకుంటే.. కాంగ్రెస్ మాత్రం ఆ నిరసనను బీఆర్ఎస్ తప్పిదంగా చూపించే అవకాశం పొందింది. అదే రేవంత్‌రెడ్డికి ఈ రోజు వచ్చిన అతిపెద్ద రాజకీయ ఊరటగా కాంగ్రెస్ వర్గాలు చూస్తున్నాయి.

**• దళిత కార్డు మళ్లీ తెరపైకి**

ఇక ఈ మొత్తం వ్యవహారంలో మరో కీలకమైన రాజకీయ కోణం దళిత అంశం. తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ చాలాకాలంగా మోపుతున్న "దళిత వ్యతిరేక పార్టీ" ముద్రను రేవంత్‌రెడ్డి మరింత బలంగా వినిపించే అవకాశం ఈ పరిణామంతో ఏర్పడింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దళిత ముఖ్యమంత్రి హామీ ఇచ్చి అమలు చేయలేదని కాంగ్రెస్ పదేపదే విమర్శిస్తోంది. దళిత ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యను పదవి నుంచి తొలగించిన ఘటనను కూడా కాంగ్రెస్ రాజకీయంగా ప్రస్తావిస్తోంది. నేరెళ్లలో దళితులపై జరిగిన ఘటనలు, దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి హామీ, దళిత బంధు పథకం అమలులో వచ్చిన అంతరాయాలు వంటి అంశాలను కూడా కాంగ్రెస్ బీఆర్ఎస్‌పై దాడికి ఉపయోగిస్తోంది. ఇప్పుడు దళిత వర్గానికి చెందిన అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణ రావడం కాంగ్రెస్‌కు మరో ఆయుధంగా మారింది. ఇక్కడ రేవంత్‌రెడ్డి వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను ఒక్కొక్కటిగా సమాధానం చెప్పడం కంటే బీఆర్ఎస్ గత పాలనను ముందుకు తెచ్చి, ప్రతిపక్షం ప్రస్తుత ప్రవర్తనను దానికి అనుసంధానం చేయడం ద్వారా రాజకీయ చర్చను మార్చే ప్రయత్నం చేస్తున్నారు. "ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన వారు స్పీకర్‌ను ఎందుకు అవమానించారు?" అనే ప్రశ్నను కాంగ్రెస్ ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉంది. దీంతో బీఆర్ఎస్ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే స్థానం నుంచి తన ఎమ్మెల్సీ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సిన స్థితికి చేరిందనే రాజకీయ అంచనా బలపడుతోంది.





**• రేవంత్‌కు ఊరట..**
**బీఆర్ఎస్‌కు గుణపాఠం**

మొత్తంగా చూస్తే సెప్టెంబర్ 7 అసెంబ్లీ పరిణామాలు తెలంగాణ రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన వ్యూహపాఠాన్ని ముందుకు తెచ్చాయి. బీఆర్ఎస్ చేతిలో ఉన్న అసలైన ఆయుధాలు చిన్నవి కావు. 22ఏ భూముల వివాదం, రైతులకు సాగునీరు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఎన్నికల హామీల అమలు, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు, బీసీ మహిళా మంత్రి తొలగింపు వంటి అంశాలు ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు బలమైన పాయింట్లుగా ఉన్నాయి. వీటిని ఆధారంగా చేసుకుని సభలో గణాంకాలతో, ఆధారాలతో, ప్రజల సమస్యలతో దాడి చేసి ఉంటే కాంగ్రెస్‌కు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి మరింత పెరిగేది. కానీ తొలి రోజే నల్ల టీషర్ట్‌ల నిరసన, పోలీసులతో ఘర్షణ, నేతల అదుపులోకి తీసుకోవడం, అనంతరం తాత మధు వివాదం మొత్తం రాజకీయ ఫోకస్‌ను మార్చేశాయి. మరోవైపు బీజేపీ 22ఏ అంశంపై న్యాయ విచారణ డిమాండ్ చేస్తూ సభలో తన రాజకీయ స్థానం స్పష్టంగా చూపించింది. కాంగ్రెస్ మాత్రం బీఆర్ఎస్ నిరసనను ప్రజా సమస్యల నుంచి వ్యక్తిగత వివాదం వైపు మళ్లిన రాజకీయంగా చిత్రీకరించే అవకాశం పొందింది. అందుకే ఈరోజు జరిగిన పరిణామాన్ని కేవలం అసెంబ్లీ రచ్చగా చూడటం సరిపోదు. ఇది ప్రతిపక్ష రాజకీయ వ్యూహానికి వచ్చిన పరీక్ష. బీఆర్ఎస్ ప్రజా సమస్యలను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వాన్ని నిలదీస్తేనే రేవంత్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచగలదు. లేదంటే ప్రతి నిరసన తిరిగి కాంగ్రెస్‌కే రాజకీయ అవకాశంగా మారే ప్రమాదం ఉంది. తొలి రోజున మాత్రం సమీకరణాలు స్పష్టంగా కనిపించాయి. ప్రభుత్వాన్ని బోనులో నిలబెట్టాల్సిన బీఆర్ఎస్.. తానే వివరణ ఇచ్చుకోవాల్సిన స్థితిలోకి వెళ్లింది. రేవంత్‌రెడ్డికి ఇది అనుకోని రాజకీయ రిలీఫ్‌గా మారింది.

# ఇసుక సత్యం.. రాజు కెరుక.!

## రాజంపేట టీడీపీలో జంబలకిడి పంబ

## ఇసుక రవాణా.. రాజకీయ రగడ



రాజంపేట నియోజకవర్గ టీడీపీలో ఇసుక వ్యవహారం మరోసారి రాజకీయ వేడి పెంచుతోంది. బాహుద (చెయ్యేరు), పెన్నా నదుల్లో భారీగా అక్రమ ఇసుక రవాణా జరుగుతోందన్న ఆరోపణలు గత ఆరు రోజులుగా వరుసగా వెలుగులోకి వస్తున్నా పార్టీ నాయకత్వం, అధికార యంత్రాంగం స్పందించకపోవడంపై టీడీపీ సీనియర్ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సిద్ధవటం మండలం భాకరాపేటలో పార్లమెంట్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మాజీ డైరెక్టర్, సీనియర్ నాయకుడు కొమరా వెంకట నరసయ్య ఈ వ్యవహారంపై ఘాటుగా మాట్లాడారు. తనతో పాటు పలువురు ముఖ్య నేతలు సమావేశంలో పాల్గొని ఇసుక రవాణాపై ప్రశ్నలు లేవనెత్తారు. వందల కోట్ల రూపాయల విలువైన ఇసుక అక్రమ రవాణాపై పత్రికల్లో వరుస కథనాలు వస్తున్నా స్పందించే వారు కనిపించకపోవడం దురదృష్టకరమని నరసయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పరువు బహిరంగంగా చర్చకు వస్తున్న పరిస్థితిలో కూడా మౌనం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఇసుక వ్యవహారంపై గత నెలలోనే జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్యకు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. అయినా పరిస్థితిలో మార్పు రాలేదని ఆరోపించారు. ఫిర్యాదులు ఉన్నాయి.. మీడియా కథనాలు ఉన్నాయి.. నాయకుల ఆగ్రహం ఉంది.. కానీ చర్య మాత్రం కనిపించడం లేదన్నదే ప్రధాన ఆరోపణ. దీంతో సమస్య కేవలం నదుల్లో ఇసుక తరలింపునకు పరిమితం కాకుండా పార్టీ వ్యవస్థ స్పందనా తీరుపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతోంది. అధికార యంత్రాంగం వాస్తవాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ బలపడుతోంది. అదే సమయంలో పార్టీ నాయకత్వం కూడా తమ శ్రేణుల్లో పెరుగుతున్న అసంతృప్తిని పట్టించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్థానికంగా పెరుగుతున్న ఈ వివాదం రాబోయే రాజకీయ పరిణామాలపై ప్రభావం చూపుతుందా అన్న చర్చ కూడా టీడీపీ వర్గాల్లో మొదలైంది.



ఇప్పుడు రాజంపేట రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న ఒక్కటే.. "ఇసుక సత్యం రాజు కెరుక?" అన్నదే. నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణాపై వరుస ఫిర్యాదులు వస్తున్నాయని టీడీపీ నేతలు చెబుతున్నారు. పత్రికల్లో వరుస కథనాలు ప్రచురితమవుతున్నాయని పేర్కొంటున్నారు. పార్టీకి చెందిన కొందరు నేతలు బహిరంగంగా మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేస్తున్నారు. అయినా సమస్యకు స్పష్టమైన పరిష్కారం కనిపించడం లేదన్నది వారి వాదన. ఈ నేపథ్యంలో రాజంపేట టీడీపీలో అంతర్గత సమన్వయం ఎలా ఉంది అన్న ప్రశ్న సహజంగానే తెరపైకి వస్తోంది. కొమరా వెంకట నరసయ్య చేసిన ఆరోపణల ప్రకారం, వైఎస్సార్‌సీపీలో మిథున్‌రెడ్డి అనుచరుడిగా ఉన్న వ్యక్తి రాజంపేట మండలంలోని తాళ్లపాక ఇసుకపల్లి, మందరం ప్రాంతాల నుంచి వందలాది టిప్పర్ల ద్వారా తిరుపతి, చెన్నై ప్రాంతాలకు ఇసుక తరలిస్తున్నట్లు ఆరోపించారు. ఇవి రాజకీయ ఆరోపణలే తప్ప నిర్ధారిత వాస్తవాలుగా పరిగణించలేం. అందుకే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను బయటపెట్టాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు నిజమైతే సమస్యకు మూడు తీవ్రమైన కోణాలు ఉంటాయి—ప్రభుత్వ ఆదాయానికి నష్టం, నదీ పరిసరాలపై పర్యావరణ ప్రభావం, అధికార పార్టీ ప్రతిష్ఠకు నష్టం. అక్రమ ఇసుక రవాణా జరుగుతోందా? ఎంత పరిమాణంలో తరలిస్తున్నారు? అనుమతులు ఉన్నాయా? రవాణా చేస్తున్న వాహనాలకు చట్టబద్ధమైన పత్రాలు ఉన్నాయా? ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పూర్తిగా వస్తుందా? అనే అంశాలను అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది. కేవలం రాజకీయ వాదోపవాదాలతో విషయం ముగిస్తే అసలు సమస్య పరిష్కారం కాదు. ఆధారాలతో వాస్తవాలను వెల్లడిస్తే వివాదానికి తెరపడే అవకాశం ఉంటుంది. ఆరోపణలు తప్పని తేలితే వాటిని చేసినవారు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే ఇప్పుడు రాజంపేటలో "ఇసుక సత్యం ఏమిటి?" అన్న ప్రశ్నకు అధికారిక సమాధానం రావడం కీలకంగా మారింది.

### ఫిర్యాదులు ఎన్నో.. పరిష్కారం ఎక్కడ?

రాజంపేట టీడీపీలో ప్రస్తుతం కనిపిస్తున్న మరో కీలక అంశం ఫిర్యాదుల పరంపర. ఒకసారి ఫిర్యాదు చేసి మౌనంగా ఉండే పరిస్థితి కాకుండా, సమస్య పరిష్కారం కాలేదన్న భావనతో నాయకులు మళ్లీ మళ్లీ పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లారని సమావేశంలో పేర్కొన్నారు. గత నెలలో జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్యకు పెద్ద సంఖ్యలో నాయకులు ఫిర్యాదు చేసినా అక్రమ రవాణా ఆగలేదన్నది సీనియర్ నేతల ప్రధాన ఆరోపణ. ఆ ఫిర్యాదులపై ఏ స్థాయిలో విచారణ జరిగింది? ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఎవరైనా అధికారికంగా తనిఖీలు నిర్వహించారా? అక్రమ రవాణా ఉన్నట్లు తేలితే ఎన్ని వాహనాలపై కేసులు నమోదు చేశారు? ప్రభుత్వానికి ఎంత ఆదాయం వచ్చింది? ఎంత నష్టం జరిగిందన్న అంచనా ఉందా? వంటి ప్రశ్నలకు స్పష్టత అవసరం. సమస్యపై అధికారిక సమాచారం బయటకు రాకపోవడంతో రాజకీయ ఆరోపణలకు మరింత స్థలం ఏర్పడుతోంది. ఇదే సమయంలో పార్టీ నాయకత్వం కూడా పరిస్థితిని సమీక్షించాల్సిన అవసరం ఉంది. కొమరా వెంకట నరసయ్య, ఉన్నం కిరణ్‌కుమార్, కొండ శ్రీనివాసులు చేసిన ఆరోపణలు వాస్తవమా కాదా అన్నది స్వతంత్రంగా పరిశీలిస్తేనే వివాదానికి న్యాయం జరుగుతుంది. ఆరోపణలు నిరాధారమైతే పార్టీ నాయకత్వం వాటిని స్పష్టంగా ఖండించాలి. నిజం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. మధ్యలో మౌనం కొనసాగితే అనుమానాలు మరింత బలపడతాయి. పార్టీ పరువు కోసం నిజాలను దాచడం కంటే నిజాలను బయటపెట్టి వ్యవస్థను సరిదిద్దడం మంచిదన్న అభిప్రాయం కూడా టీడీపీ వర్గాల్లో వినిపిస్తోంది. ఈ సమావేశంలో పుత్తా రామచంద్రయ్య, డాక్టర్ శివకుమార్, పాముూరు సుబ్రహ్మణ్యం, కడితం రామ్మోహన్ నాయుడు, చంద్రశేఖర్, యువ నాయకుడు పుత్త శివానంద తదితరులు పాల్గొన్నారు. పలువురు నాయకులు ఒకే వేదికపైకి వచ్చి మాట్లాడటం ద్వారా ఇసుక వ్యవహారం పార్టీ అంతర్గత చర్చను దాటి బహిరంగ రాజకీయ అంశంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితిని అధిష్టానం ఎంత త్వరగా చక్కదిద్దుతుందన్నదే ఇప్పుడు కీలకంగా మారింది.

### మాటల కాదు.. ఇక చేతలతోనే సమాధానం

ఇసుక అక్రమ రవాణాపై వస్తున్న ఆరోపణలకు ప్రభుత్వం వెంటనే స్పష్టమైన, పారదర్శకమైన విచారణ చేపట్టాలి. బాహుద, పెన్నా నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అనుమతులు, రవాణా పత్రాలు, టిప్పర్ల కదలికలు, రాయల్టీ చెల్లింపులను పరిశీలించాలి. అక్రమాలు నిర్ధారణైతే ఎంతటి వ్యక్తులైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరిగితే దాన్ని కూడా లెక్కించాలి. మరోవైపు టీడీపీ అధిష్టానం ఈ వివాదాన్ని వ్యక్తిగత వర్గపోరుగా చూడకుండా స్వతంత్రంగా నిజానిజాలు తేల్చాలి. ఫిర్యాదు చేసిన సీనియర్ నేతలతో మాట్లాడి వారి ఆరోపణలకు ఆధారాలు సేకరించాలి. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి; నిరాధారమైతే స్పష్టంగా ఖండించాలి. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ నాయకుల మధ్య విభేదాలను పరిష్కరించి పార్టీ శ్రేణుల్లో ఐక్యత తీసుకురావాలి. ఇసుక వివాదానికి ఫుల్‌స్టాప్.. టీడీపీలో అంతర్గత రగడకు చెక్ పెట్టడమే ఇప్పుడు అసలు పరీక్ష.







### వివాదం ముదిరితే లాస్ టీడీపీకే

చివరికి ఈ మొత్తం వ్యవహారంలో రాజకీయ లెక్క చాలా స్పష్టంగా ఉంది. వివాదం ఎంత ముదిరితే నష్టం అంతకంతకూ టీడీపీకే చేరే అవకాశం ఉంది. ఇసుక అక్రమ రవాణాపై వస్తున్న కథనాలకు అధికారులు సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఎంత ఉందో, పార్టీ పేరు ఈ వివాదంలో ప్రస్తావనకు వస్తున్న నేపథ్యంలో టీడీపీ నాయకత్వం కూడా స్పందించాల్సిన అవసరం అంతే ఉంది. సీనియర్ నాయకులు ఇసుక మాఫియాపై "ఉక్కుపాదం" మోపాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ డిమాండ్‌పై పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం ఇప్పుడు కీలకంగా మారింది. ఆరోపణలు నిజమైతే వెంటనే అక్రమ రవాణాను అడ్డుకోవాలి. బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఆరోపణలు రాజకీయంగా సృష్టించినవేనని తేలితే వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలి. నిజం బయటకు రావడమే ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం. మౌనం మాత్రం సమస్యను పరిష్కరించదు. పైగా అనుమానాలకు మరింత బలం ఇస్తుంది. స్థానిక ఎన్నికల ముందు ఈ వివాదం కొనసాగితే ప్రత్యర్థి పార్టీలకు ప్రచార ఆయుధం దొరికినట్టే అవుతుంది. పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో నాయకుల మధ్య విభేదాలు బయటపడితే కార్యకర్తల్లో అయోమయం ఏర్పడుతుంది. నియోజకవర్గంలో నాయకత్వంపై అసంతృప్తి పెరిగితే దాని ప్రభావం అభ్యర్థుల ఎంపికపై కూడా పడవచ్చు. అందుకే అధిష్టానం రెండు అంశాలపై ఒకేసారి దృష్టి పెట్టాలి. మొదటిది ఇసుక అక్రమ రవాణాపై పూర్తి స్థాయి నిజ నిర్ధారణ. రెండోది రాజంపేట టీడీపీలో పేరుకుపోయిన అంతర్గత అసంతృప్తికి పరిష్కారం. ఫిర్యాదులు, ఆరోపణలు, ప్రత్యారోపణలు, మీడియా సమావేశాలు కొనసాగుతున్న పరిస్థితికి ముగింపు పలకాలి. ఎవరు తప్పు చేసినా చర్య ఉంటుందన్న నమ్మకం పార్టీ శ్రేణుల్లో కల్పించాలి. అప్పుడే పార్టీ పరువు నిలుస్తుంది. లేకపోతే "ఇసుక సత్యం.. రాజు కెరుక" అన్న ప్రశ్న మరింత రాజకీయంగా మారుతుంది. ఇసుక వ్యవహారం ఒక నదీ సమస్యగా మొదలై ఇప్పుడు టీడీపీ రాజకీయ భవిష్యత్తును తాకే అంశంగా మారకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ అధిష్టానంపైనే ఉంది.



### టీడీపీలో అసంతృప్తి బహిరంగం

ఇసుక వ్యవహారం క్రమంగా టీడీపీ అంతర్గత రాజకీయాలపై ప్రభావం చూపుతున్నట్లు తాజా పరిణామాలు సూచిస్తున్నాయి. ఒంటిమిట్ట మండల టీడీపీ సీనియర్ నాయకుడు ఉన్నం కిరణ్‌కుమార్ ఇసుక అక్రమాలను అడ్డుకోవడంలో నియోజకవర్గ ఇన్‌చార్జి విఫలమయ్యారని ఆరోపించారు. ఆయన నాయకత్వంలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే మున్సిపాలిటీతో పాటు ఆరు మండలాల్లో పార్టీకి ప్రతికూల ఫలితాలు రావచ్చని హెచ్చరించారు. ఇది సాధారణ ఆరోపణగా చూడలేని స్థాయిలో రాజకీయ ప్రాధాన్యత కలిగిన వ్యాఖ్య. ఎందుకంటే స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో గ్రామస్థాయి నాయకత్వం, కార్యకర్తల ఐక్యత, స్థానిక సమస్యలపై పార్టీ వైఖరి కీలకంగా మారతాయి. ఇదే సమయంలో రాజంపేట మండల టీడీపీ సీనియర్ నాయకుడు కొండ శ్రీనివాసులు కూడా ఇసుక వ్యవహారంపై పార్టీకి పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం కనిపించలేదని పేర్కొన్నారు. ఒకే అంశంపై పలువురు సీనియర్ నేతలు వేర్వేరు సందర్భాల్లో ఫిర్యాదులు చేయడం, ఇప్పుడు మీడియా ముందుకు వచ్చి మాట్లాడటం టీడీపీలో అసంతృప్తి బహిరంగ స్థాయికి చేరిందన్న సంకేతంగా కనిపిస్తోంది. ఇసుక రవాణాపై మొదలైన వివాదం ఇప్పుడు ఇన్‌చార్జి పనితీరుపై చర్చగా మారింది. అక్కడి నుంచి స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై అంచనాల వరకు వెళ్లింది. దీంతో రాజంపేట టీడీపీలో పరిస్థితి "జంబలకిడి పంబ" అన్నట్టుగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక వర్గం సమస్యను లేవనెత్తుతుంటే మరో వర్గం దానిపై ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. పార్టీ లోపలే నాయకులు బహిరంగంగా మాట్లాడటం ప్రత్యర్థులకు రాజకీయ ఆయుధంగా మారే అవకాశం ఉంది. అదే సమయంలో నాయకుల ఆరోపణలను పూర్తిగా కొట్టిపారేయడం కూడా సమస్యను మరింత పెంచవచ్చు. అందువల్ల అధిష్టానం ఈ వ్యవహారాన్ని వ్యక్తుల మధ్య గొడవగా కాకుండా సంస్థాగత సమస్యగా చూడాల్సిన అవసరం ఉంది. పార్టీ బలం కంటే అంతర్గత విభేదాలు పెద్దవిగా కనిపిస్తే ఎన్నికల సమయంలో దాని ప్రభావం క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపించే ప్రమాదం ఉంది.



# గిల్-హార్దిక్.. కెప్టెన్సీలో పోల్స్ వేరే లెవల్!

షుబ్‌మన్ గిల్.. హార్దిక్ పాండ్యా.. ఇద్దరూ కెప్టెన్లే కానీ ఆట తీరు, ఆలోచనా విధానం మాత్రం నార్త్ పోల్ -సౌత్ పోల్‌లా విభిన్నం! గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా చేసిన ఈ ఆసక్తికరమైన వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో చర్చకు తెరతీశాయి. 2022లో గుజరాత్ టైటాన్స్ అరంగేట్ర సీజన్‌లో హార్దిక్‌నెహ్రా జోడీ టైటిల్ కొట్టగా, 2023లో మరోసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. హార్దిక్ జట్టును వీడిన తర్వాత పగ్గాలు అందుకున్న గిల్.. గత ఐపీఎల్‌లో జట్టును రన్నరప్‌గా నిలిపాడు. అయితే గిల్ ఇంకా 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' అని నెహ్రా స్పష్టం చేశాడు. హార్దిక్ తనపై పూర్తి నమ్మకంతో ఉండేవాడని, ఏదైనా తప్పు జరిగితే వెంటనే చర్చించి నేర్చుకునేవాడని చెప్పాడు. గిల్ మాత్రం కాస్త రిజర్వ్‌డ్, తక్కువ మాట్లాడే స్వభావం ఉన్నా పరిశీలిస్తూ నేర్చుకునే కెప్టెన్ అని వివరించాడు. కెప్టెన్సీలో గిల్‌కు ఇంకా అనుభవం తక్కువే అయినా, భారత్ టెస్టు, వన్డే పగ్గాలు అందుకోవడం అతని ఎదుగుదలకు నిదర్శనమని నెహ్రా అభిప్రాయపడ్డాడు. 2627 ఏళ్ల వయసులోనే రెండు ఫార్మాట్లకు నాయకత్వం వహిస్తున్న గిల్.. కాలంతో పాటు మరింత పరిణతి సాధిస్తాడని నెహ్రా నమ్మకం వ్యక్తం చేశాడు. హార్దిక్ దూకుడు.. గిల్ నిశ్శబ్ద వ్యూహం.. ఇద్దరి దారులు వేరైనా లక్ష్యం మాత్రం ఒక్కటే జట్టును విజయతీరాలకు చేర్చడం!

# పాక్ కెప్టెన్ ఫాతిమా సనాకు ఐసీసీ షాక్



భారత్‌తో మహిళల ఆసియా కప్ మ్యాచ్‌లో పాకిస్థాన్ కెప్టెన్ ఫాతిమా సనాకు ఐసీసీ క్రమశిక్షణా షాక్ తగిలింది. శనివారం దుబాయ్ వేదికగా జరిగిన గ్రూప్‌ఏ మ్యాచ్‌లో భారత ఓపెనర్ షఫాలీ వర్మను ఔట్ చేసిన అనంతరం ఫాతిమా పెవిలియన్ వైపు సైగ చేయడం వివాదానికి దారితీసింది. బ్యాటర్‌ను రెచ్చగొట్టేలా చర్యలు, సంజ్ఞలు చేయరాదన్న ఐసీసీ కోడ్‌లోని ఆర్టికల్ 2.5ను ఆమె ఉల్లంఘించినట్లు మ్యాచ్ అధికారులు నిర్ధారించారు. దీంతో మ్యాచ్ ఫీజులో 10 శాతం కోతతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ విధించారు. ఫాతిమా తప్పును అంగీకరించి, ప్రతిపాదిత శిక్షను స్వీకరించడంతో ప్రత్యేక విచారణ అవసరం లేకుండానే చర్యలు ఖరారయ్యాయి. గతంలో 2025 ఆగస్టు 6న ఐర్లాండ్‌తో టీ20 మ్యాచ్‌లోనూ ఆమెకు ఒక డీమెరిట్ పాయింట్ నమోదైంది. తాజా పాయింట్‌తో 24 నెలల వ్యవధిలో ఆమె ఖాతాలో రెండు డీమెరిట్ పాయింట్లు చేరాయి. నాలుగు డీమెరిట్ పాయింట్లు చేరితే అవి సస్పెన్షన్ పాయింట్లుగా మారి నిషేధానికి దారితీస్తాయి. రెండు సస్పెన్షన్ పాయింట్లు వస్తే ఒక టెస్టు లేదా రెండు వన్డేలు లేదా రెండు టీ20లపై నిషేధం పడే అవకాశం ఉంటుంది.



# దులీప్ ఫైనల్లో ఇషాన్ డబుల్ ధమాకా

దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్ బ్యాట్‌తో చరిత్ర రాశాడు. తొలి రోజు సెంచరీతో వేగం అందుకున్న ఇషాన్, రెండో రోజు అదే దూకుడును కొనసాగిస్తూ డబుల్ సెంచరీతో ఫైనల్‌ను తన షోగా మార్చేశాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో ద్విశతకం బాదిన ఐదో బ్యాటర్‌గా రికార్డు పుస్తకాల్లోకి ఎక్కాడు. అంతకుముందు రామన్ లాంబా 320, అన్షుమన్ గైక్వాడ్ 216, ఛటేశ్వర్ పుజారా 256 నాటౌట్, యశస్వి జైస్వాల్ 209 పరుగులతో ఈ ఘనత సాధించారు. తొలిరోజు ఆట ముగిసే సమయానికి ఈస్ట్ జోన్ 385/4తో నిలవగా, ఇషాన్ 111 నాటౌట్‌గా, కుమార్ కుశాగ్రా 63 నాటౌట్‌గా ఉన్నారు. రెండో రోజు కుశాగ్రా కూడా సెంచరీ పూర్తి చేసి ఔటైనా, ఇషాన్ మాత్రం వికెట్‌పై పాతుకుపోయి పరుగుల వేట కొనసాగించాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 4,000 పరుగుల మైలురాయిని దాటడంతో పాటు 10వ సెంచరీని కూడా నమోదు చేశాడు. సౌత్ జోన్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ భారీ స్కోరుకు బాటలు వేసిన ఇషాన్, రెడ్‌బాల్ క్రికెట్‌లో తన సత్తాను మరోసారి చాటాడు. 13 ఏళ్లుగా దులీప్ ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న ఈస్ట్ జోన్‌కు ఈ ఇన్నింగ్స్ టైటిల్ కలను మరింత దగ్గర చేసింది.

## సెలక్టర్లకు షాకిచ్చిన ఇషాన్ కిషన్

రన్ మెషీన్ మళ్లీ గర్జించింది.. బ్యాట్ నుంచి వచ్చిన 270 పరుగులు బీసీసీఐ సెలెక్టర్లకు గట్టి సందేశంగా మారాయి. దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్‌పై ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్ విధ్వంసకర డబుల్ సెంచరీతో తన పునరాగమనాన్ని మరింత బలంగా చాటాడు. ఒకప్పుడు టీమిండియాలో మూడు ఫార్మాట్లలో కీలక ఆటగాడిగా ఉన్న ఇషాన్.. అనూహ్య పరిణామాలతో జట్టుకు దూరమై, బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కూడా కోల్పోయాడు. అక్కడి నుంచి వెనక్కి తగ్గకుండా దేశవాళీ క్రికెట్‌లో చెమటోడ్చాడు. రంజీ ట్రోఫీలో సెంచరీలు, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 517 పరుగులు, రెండు శతకాలతో తన బ్యాట్‌కు పదును పెట్టాడు. ఇప్పుడు దులీప్ ఫైనల్లో 270 పరుగులతో మరోసారి సత్తా చాటాడు. ఈ ఇన్నింగ్స్ వెనుక పరుగుల కంటే పెద్ద కథ అతని మారిన మైండ్‌సెట్. ఓవర్ థింకింగ్, అంచనాలకు దూరంగా.. బంతిని చూడటం, స్పందించడం, పరుగులు చేయడమే తన పని అని ఇషాన్ చెబుతున్నాడు. ఫైనల్లో భాగస్వామ్యాలపై దృష్టి పెట్టి ఒక్కో అడుగు ముందుకు వేసిన అతడు ప్రత్యర్థి బౌలర్లను అలసిపోయేలా చేశాడు. దాదాపు రెండేళ్ల దేశవాళీ పోరాటం తనకు ఆటను మళ్లీ నేర్పిందని చెప్పిన ఇషాన్.. ఇప్పుడు కేవలం తిరిగి రావడం కాదు, టీమిండియా తలుపు బలంగా తడుతున్నాడు

## దులీప్ ఫైనల్లో ఈస్ట్ జోన్ భారీ స్కోరు

దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో ఈస్ట్ జోన్ బ్యాట్‌కు సౌత్ జోన్ బౌలర్లు సమాధానం వెతుక్కుంటున్నారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఈస్ట్ జోన్ 708 పరుగుల భారీ స్కోరుతో ఆలౌట్ అయింది. కెప్టెన్ ఇషాన్ కిషన్ బ్యాటింగ్‌కు దిగిన దగ్గర నుంచి మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. బంతిని బౌండరీకి తరలిస్తూ, బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన ఇషాన్ ఏకంగా 270 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో ఫైనల్‌ను తన పేరుతో రాసుకున్నాడు. అతడికి తోడుగా కుమార్ కుశాగ్రా కూడా శతకం బాది స్కోర్‌బోర్డుకు మరింత బలం చేకూర్చాడు. తొలి రోజు నుంచే ఈస్ట్ జోన్ బ్యాటింగ్ జోరు చూపించింది. 15 ఏళ్ల సంచలనం వైభవ్ సూర్యవంశీ వేగంగా 44 పరుగులు చేసి సత్తా చాటగా, అభిమన్యు ఈశ్వరన్ 72 పరుగులతో ఇన్నింగ్స్‌కు పునాది వేశాడు. మూడో స్థానంలో శిఖర్ మోహన్ 85 పరుగులతో కీలక భాగస్వామ్యం అందించాడు. మరోవైపు సౌత్ జోన్ బౌలర్లు పరుగుల ప్రవాహాన్ని ఆపేందుకు తీవ్రంగా శ్రమించినా ఫలితం దక్కలేదు. అనుభవజ్ఞుడైన ఎడమచేతి పేసర్ చామ మిలింద్ రెండు వికెట్లు తీసినా, ఈస్ట్ జోన్ బ్యాటింగ్ తుఫాన్ ముందు బౌలింగ్ దళం పూర్తిగా తేలిపోయింది. 163 ఓవర్ల పాటు సాగిన ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు నమోదు కావడంతో ఫైనల్‌లో ఈస్ట్ జోన్ ఆధిపత్యం మరింత బలపడింది.



# ఇండస్ట్రీకి గుడ్ బై చెప్పేస్తుందా?

లేడీ సూపర్ స్టార్ గా తనకంటూ చెరగని ముద్ర వేసుకున్న కథానాయిక అనుష్క శెట్టి. `అరుంధతి`, `భాగమతి`, `బాహుబలి` వంటి భారీ చిత్రాలతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న స్వీటీ గత కొంతకాలంగా వెండితెరకు.. మీడియా ప్రమోషన్లకు దూరంగా ఉండటం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అమ్మడు నటించిన చిత్రాలు విడుదలవుతున్నా? ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం అనుష్క నటనా జీవితానికి ముగింపు పలకాలనే ఆలోచనలో ఉన్నట్లు పరిశ్రమలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అనుష్క మలయాళంలో తెరకెక్కుతోన్న భారీ బడ్జెట్ జానపద చిత్రం `కథనార్: ది విల్డ్ సోర్సరర్` లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం ఫలితంపైనే అనుష్క భవిష్యత్తు ప్రణాళికలు ఆధారపడి ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో క్రమం తప్పకుండా వరుస సినిమాలు చేసిన అనుష్క ఇటీవల కాలంలో కథల ఎంపికలో అత్యంత జాగ్రత్త వహిస్తున్నారు. మనసుకు నచ్చిన, ప్రాధాన్యత ఉన్న పాత్రలకు మాత్రమే ఓకే చెబుతున్నారు. అయితే సినిమాల ఎంపిక తగ్గించడంతో పాటుగా ఆయా చిత్రాల ప్రచార వేదికలపై ఆమె కనిపించకపోవడం అభిమానులను కలవరపెడుతోంది. పర్సనల్ లైఫ్, ఫిట్‌నెస్ లైఫ్‌స్టైల్‌పై దృష్టి పెట్టడం వల్లే ఆమె గ్లామర్ ప్రపంచానికి కాస్త విరామం ఇచ్చారని కొందరు విశ్లేషిస్తున్నారు. `కథనార్` చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో అత్యంత అట్టహాసంగా విడుదల కానుంది. ఈ సినిమా కనుక బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని సాధిస్తే అనుష్క కెరీర్‌ను మరికొంత కాలం కొనసాగించే అవకాశం ఉందంటున్నారు. ఒకవేళ ప్రాజెక్ట్ ఫలితం తారుమారైతే స్వీటీ పూర్తిస్థాయిలో చిత్ర పరిశ్రమకు గుడ్ బై చెప్పి, వ్యక్తిగత జీవితానికే ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నట్లు ప్రచారం మొదలైంది. అనుష్క శెట్టి గ్లామర్ పాత్రలకే పరిమితం కాలేదు. లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద హీరోలకు సమానంగా వసూళ్లు రాబట్టిన నటి. టాలీవుడ్, కోలీవుడ్‌లలో తిరుగులేని ఇమేజ్‌ను సంపాదించుకున్న అమ్మడు పరిశ్రమను వీడుతున్నారనే వార్తలు అభిమానులను నిరాశకు గురి చేస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా స్వీటీ తిరిగి పూర్తిస్థాయిలో సినిమాలు చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఏది ఏమైనా? `కథనార్` చిత్రం విడుదలయ్యే వరకు ఈ ప్రచారాలపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. అనుష్క నిర్ణయం ఏదైనా? అమ్మడు మళ్లీ పూర్వ వైభవంతో వెండితెరపై మెరవాలని.. మరిన్ని పవర్‌ఫుల్ పాత్రలతో ప్రేక్షకులను అలరించాలని అభిమానులు మాత్రం బలంగా కోరుకుంటున్నారు.

# 'ది ప్యారడైజ్' విడుదల వాయిదా?



నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ' విడుదల తేదీపై మళ్లీ నీలినీడలు కమ్ముకున్నాయి. ముందుగా ప్రకటించిన ప్రకారం సెప్టెంబర్ 24న ఈ చిత్రాన్ని విడుదల చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడే అవకాశం ఉందని టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా సినిమాను అక్టోబర్ 1వ తేదీకి మార్చాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది ఒకవేళ ఈ సినిమా అక్టోబర్ 1కి వాయిదా పడితే, బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోటీ నెలకొననుంది. నాగవంశీ నిర్మించిన 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' అక్టోబర్ 2న విడుదల కానుంది. విశేషమేమిటంటే, 'ది ప్యారడైజ' నైజాం హక్కుల్లో నాగ వంశీకి 25 శాతం వాటా ఉంది. గతంలో 'ది ప్యారడైజ' కోసం ఆయన తన సినిమాను వాయిదా వేసుకున్నారు. ఇప్పుడు ఈ రెండు చిత్రాలు దాదాపు ఒకేసారి విడుదలయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. అక్టోబర్ రెండో వారంలో విజయ్ దేవరకొండ 'రణబాలి', సూపర్ స్టార్ రజనీకాంత్ 'జైలర్ 2' వంటి పెద్ద సినిమాలు కూడా రానుండటంతో పోటీ మరింత తీవ్రంగా ఉండనుంది. ఇప్పటికే 'ప్యారడైజ' సినిమా రెండుసార్లు వాయిదా పడింది. తొలుత మార్చి 26, ఆ తర్వాత ఆగస్టు 21 తేదీలను ప్రకటించి, చివరకు సెప్టెంబర్ 24ను ఖరారు చేశారు. ఇప్పుడు మరోసారి వాయిదా పడితే ఇది మూడోసారి అవుతుంది. ఇది డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లపై ప్రభావం చూపే అవకాశం ఉంది.





# 'రంభ ఊర్వశి మేనక' కలెక్షన్స్ జోరు



ఈమధ్య సీరియస్ రోల్స్, ఇంటెన్స్ డ్రామాలు చేస్తూ వచ్చిన అల్లరి నరేష్.. మళ్లీ తన సొంత ట్రాక్ అయిన ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్ వైపు అడుగులేశారు. ఆడియన్స్ కూడా ఆయన నుంచి ఎక్కువగా ఆశించేది వింటేజ్ కామెడీ టైమింగే కావడంతో లేటెస్ట్ మూవీ 'రంభ ఊర్వశి మేనక'పై రిలీజ్ ముందే క్రేజ్ ఏర్పడింది. ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో అవుట్ అండ్ అవుట్ కామెడీ ట్రాక్ లో ఈ సినిమా థియేటర్లలోకి వచ్చింది. మొదటి రోజు మార్నింగ్ షోస్ పడగానే కొన్ని చోట్ల మిక్స్‌డ్ టాక్ వినిపించినప్పటికీ, సినిమాలోని ఫన్ ఎలిమెంట్స్ కుర్రాళ్లతో పాటు ఫ్యామిలీస్ కి కనెక్ట్ అవ్వడం మొదలైంది. రొటీన్ కమర్షియల్ మాస్ సినిమాల మధ్య కాసేపు రిలాక్స్ అయి హాయిగా నవ్వుకునే స్పేస్ దొరకడంతో నెమ్మదిగా మౌత్ టాక్ బలపడింది. ముఖ్యంగా శనివారం, ఆదివారం నాటికి బీ, సీ సెంటర్లలో కూడా ఈవెనింగ్ షోలకు ఆక్యుపెన్సీలు మెరుగవుతూ వచ్చాయి. ఈ పాజిటివ్ వర్డ్ ఆఫ్ మౌత్ బాక్సాఫీస్ కలెక్షన్లలో కనిపిస్తోంది. మొదటి మూడు రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 4.40 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి డీసెంట్ వీకెండ్ నంబర్లను నమోదు చేసింది. మిక్స్‌డ్ టాక్ ప్రభావం కొంత ఉన్నప్పటికీ ఈ స్థాయి వసూళ్లు రాబట్టడం మామూలు విషయం కాదు. అల్లరి నరేష్ టైమింగ్‌కి, కామెడీ జానర్‌కు ఇంకా ఆ క్రేజ్ తగ్గలేదని చెప్పవచ్చు. చైతన్ భరద్వాజ్ అందించిన మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఆ ఫన్ మూడ్‌ను నిలబెట్టడంలో సాయపడ్డాయి. కథ పరంగా కన్ఫ్యూజన్ ఏమి లేదు, రన్‌టైమ్ తక్కువగా ఉండటం, నరేష్ తన మార్క్ కామెడీతో నెట్టుకు రావడం సినిమాకు కలిసొచ్చింది. దర్శకుడు చంద్రమోహన్ నరేష్ కు తగ్గ ఫన్ ను క్రియేట్ చేశాడు, హాస్య మూవీస్ నిర్మాణ విలువలు సినిమా స్కేల్‌కు సరిపోయేలా ఉన్నాయి. పెద్దగా హంగులకు పోకుండా కేవలం ఫన్ ట్రాక్స్‌పైనే ఫోకస్ పెట్టడంతో బాక్సాఫీస్ వద్ద వీకెండ్ వరకు ఒక మోస్తరుగా నిలబడగలిగింది. అయితే చిత్రానికి అసలైన ఛాలెంజ్ సోమవారం నుంచే మొదలవుతోంది. వీకెండ్‌లో వచ్చిన డీసెంట్ నంబర్స్ మిక్స్‌డ్ టాక్ ఉన్న సినిమాలకు వర్కింగ్ డేస్‌లో కంటిన్యూ అవ్వడం అంత సులువు కాదు.

# థియేటర్లను షేక్ చేసిన సినిమా

హిందీ చిత్రపరిశ్రమలో సరికొత్త సంచలనం సృష్టించిన సినిమా ఫర్హాన్ అక్తర్ తెరకెక్కించిన దిల్ చాహతా హై. ఈ కల్ట్ క్లాసికల్ సినిమా విడుదలై 25 సంవత్సరాలు పూర్తైనప్పటికీ ఈ మూవీ పట్ల సినీ ప్రియుల క్రేజ్ మాత్రం తగ్గలేదు. ఇందులో ఆమిర్ ఖాన్, సైఫ్ అలీ ఖాన్, అక్షయ్ ఖన్నా, ప్రీతి జింటా, సోనాలి కులకర్ణి, డింపుల్ కపాడియా ముఖ్య పాత్రలు పోషించారు. స్నేహం, ప్రేమ గురించి కొత్త పాఠాలను నేర్పుతూ, యువతరానికి ఎప్పటికీ ఇష్టమైన చిత్రంగా కొనసాగుతోంది. పావు శతాబ్దం క్రితం విడుదలైన కల్ట్ క్లాసిక్ 'దిల్ చాహతా హై' కథ, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ, అక్షయ్ ఖన్నా సరసన కథానాయికగా నటించడానికి డింపుల్ కపాడియా మొదట్లో సంకోచించారు. ఆమె గతంలో అక్షయ్ ఖన్నా తండ్రి వినోద్ ఖన్నా సరసన కథానాయికగా నటించినందున, తనకంటే 18 ఏళ్లు చిన్నవాడైన నటుడితో రొమాంటిక్ సన్నివేశాల్లో నటించడం సముచితమూ కాదన్నా సందేహమే ఈ సంకోచానికి కారణం. స్క్రిప్ట్ చదవగానే 'దిల్ చాహతా హై'లోని పాత్రను తాను తిరస్కరించినట్లు డింపుల్ కపాడియా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. తనకంటే 18 ఏళ్లు చిన్నవాడైన కథానాయకుడితో రొమాంటిక్ సన్నివేశాల్లో నటించడానికి ఆమె మొదట్లో సంకోచించారు. తెరపై ఇంత వయసు వ్యత్యాసంతో ఉన్న జంటను ప్రేక్షకులు ఎలా అంగీకరిస్తారోనన్న ఆందోళనే ఆమె అయిష్టతకు కారణమని వెల్లడించారు. ఈ క్లాసిక్ చిత్రం ఈ ఏడాది ఆగస్టులో విడుదలై 25 ఏళ్లు పూర్తి చేసుకుంది.తాను మొదట ఈ సినిమా ఆఫర్‌ను తిరస్కరించినట్లు నటి డింపుల్ కపాడియా వెల్లడించారు. తనకంటే చాలా చిన్నవాడైన హీరోతో ప్రేమలో పడే తార పాత్రను పోషించడానికి ఆమె మొదట సంకోచించారు. అయితే, కథలోని పటిష్టత, పాత్ర చిత్రణలోని లోతు చివరికి ఆమెను ఈ చిత్రంలో భాగం కావడానికి ఒప్పించాయని తెలిపింది. 2001లో విడుదలైన ఫర్హాన్ అక్తర్ తొలి దర్శకత్వ చిత్రం 'దిల్ చాహతా హై', అప్పటి వరకు వచ్చిన బాలీవుడ్ చిత్రాలకు పూర్తిగా భిన్నమైన రీతిలో వెండితెరపై స్నేహాన్ని, నగర జీవితాన్ని ఆవిష్కరించింది. ఈ చిత్రం, సినీ ప్రేమికులలో ఒక పెద్ద సంచలనాన్ని సృష్టించింది.

This newspaper is Owned and Published by GUNDEBOINA VENKANNA from 2-7-76, GURUKRUPA COMPLEX, UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500047. Phone Number: 9440906108.
Editor: GUNDEBOINA VENKANNA and Printed at 1-5-431/20/4, JONNABANDA, OLD ALWAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500010.
PRGI REGD No.: TGBIL/26/A6717. www.rajyasamskarana.com.